


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 248, పేజీలు - 09

శనివారం, డిసెంబర్ 16, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## రాచరికం నుంచి
# తెలంగాణకు విముక్తి

**- ఇది ప్రజా ప్రభుత్వం.. మాది ప్రజల పాలన అన్న గవర్నర్**



### సామాన్యుడి ప్రభుత్వం

తెలంగాణ ప్రజలు తమ జీవితాల్లో మార్పు రావాలని కోరుకున్నారని, ఇది సామాన్యుడి ప్రభుత్వమని గర్వంగా చెప్పే పరిస్థితి ఉన్నట్లు గవర్నర్ తెలిపారు. ప్రజల ఫిర్యాదులు స్వీకరించేందుకే ప్రజావాణి చేపట్టామని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కృషి చేస్తామని చెప్పారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ

6లో ▶

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కొత్త ప్రభుత్వానికి గవర్నర్ తమిళిసై అభినందనలు తెలిపారు. అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి ఆమె శుక్రవారం ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలను అభినందించారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, మా పాలన దేశానికే ఆదర్శం కాబోతుందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కొత్త ప్రభుత్వం నెరవేర్చాలని ఆకాంక్షించారు. 'తమ జీవితాల్లో మార్పు రావాలని తెలంగాణ ప్రజలు కోరుకున్నారు. మార్పు కోసం స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అణచివేత, అప్రజాస్వామిక పోకడలను ప్రజలు సహించరు. ప్రజల ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రజావాణి చేపట్టాం. వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కృషి చేస్తాం.' అని గవర్నర్ పేర్కొన్నారు. ప్రజాకవి కాళోజి కవితతో ప్రసంగాన్ని ప్రారంభించిన గవర్నర్, దాశరథి సూక్తులతో ముగించారు.



## 'మార్గదర్శి' కేసుల విచారణపై
# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఈనాడు గ్రూప్ నకు చెందిన మార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థ కేసుల విచారణపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టులో విచారణ ముగిసేంతవరకు మార్గదర్శి కేసులపై తదుపరి విచారణ చేపట్టవద్దని ఏపీ హైకోర్టుకు స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 2కి వాయిదా వేసింది. మార్గదర్శి కేసులను తెలంగాణ హైకోర్టుకు బదలాయించాలన్న



6లో ▶

# పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ

**- ఈసారి సత్తా చూపిస్తామన్న కిషన్ రెడ్డి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మొన్ననే అసెంబ్లీ ఎన్నికలు ముగియగా త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ గురించి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను అధిగమించి సీట్లు గెలుస్తామని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి బీఆర్ఎస్ ఎంత దూరమో, కాంగ్రెస్ కూడా అంతే దూరమని స్పష్టం చేశారు. ఈనెల చివరి వారంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. ఆ సమావేశంలోనే పార్లమెంట్ ఎన్నికలపై కార్యాచరణ నిర్ణయం అవుతుందని తెలిపారు. వికసిత భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు

6లో ▶

## నాకోసం వాహనదారులను
# ఇబ్బంది పెట్టొద్దు

- కాన్వాయ్ వెళ్లే సమయంలో నిబంధనల మినహాయింపుపై సీఎం సూచనలు
- తాను బయలుదేరడానికి ముందు నుంచే ట్రాఫిక్ నిలిపివేయవద్దని సూచన
- ట్రాఫిక్ నిబంధనల్లో స్వల్ప మార్పులు చేసే అవకాశం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రోడ్డు మీదికి వస్తున్నారు అంటే చాలు ఆయన వెళ్లే మార్గాన్ని పోలీసులు ముందే క్లియర్ చేస్తారు. సుమారు పావుగంట ముందు నుంచే ట్రాఫిక్‌ను ఎక్కడికక్కడా ఆపేస్తారు. సుమారు 15 వాహనాలతో ఉన్న కాన్వాయ్ కొంత దూరం వెళ్లేవరకు ఆపేసి.. ఆ తర్వాత కానీ సాధారణ వాహనాలను అనుమతించరు. అప్పటివరకు ట్రాఫిక్‌లో ప్రజలు వేచి ఉండాల్సిందే. అప్పుడైనా సాఫీగా వెళ్లొచ్చా అంటే అదీ ఉండదు అప్పటివరకు వేచి ఉన్న వాహనదారులంతా ఒకేసారి దూసుకురావటంతో మళ్లీ ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీంతో సీఎం వెళ్లేకంటే ముందు వెళ్లిన తర్వాత వాహనదారులు ట్రాఫిక్ కష్టాలు అనుభవించాల్సిందే. అయితే సంచలన నిర్ణయాలతో తన మార్క్ చూపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి తాను

6లో ▶

## 3 నెలల్లో
## జగన్ అడ్రస్ ఉండదు

**- అమ్మకీ అపాయింట్మెంట్ ఇవ్వడన్న చంద్రబాబు**



మంగళగిరి (ప్రశ్న న్యూస్) ఏపీలో పాలన అస్థవ్యస్తమయ్యిందని టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పరిస్థితులు గాడిలో పడాలంటే టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావాలని స్పష్టం చేశారు. పెరిగిన నిత్యవసరాలతో ప్రజలు సతమతమవుతుంటే వైసీపీ నాయకులు ఇసుక దోపిడీలో తలమునకలయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబరు 20 నుంచి తాను నియోజకవర్గాలలో పర్యటిస్తానని

6లో ▶

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

- సీఎం జగన్ అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
- హాజరైన మంత్రివర్గ సభ్యులు
- 20 రోజుల ముందే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశముందున్న సీఎం
- పలు నిర్ణయాలకు ఆమోదం
- 3 వేలకు పెన్షన్, 25 లక్షలకు ఆరోగ్యశ్రీ, విశాఖలో లైట్ మెట్రో





**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ రాజధాని అమరావతిలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సీఎం వైఎస్ జగన్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు సంక్షేమ పథకాల లబ్దిదారులకు గుడ్ న్యూస్ చెప్పారు. అలాగే కాబోయే రాజధాని వైజాగ్ లో లైట్ మెట్రోకు కూడా మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. దీంతో పాటు వచ్చే నెలలో అమలు చేయాల్సిన పలు సంక్షేమ పథకాలకు జగన్ కేబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ ఆమోదించిన నిర్ణయాల్లో కీలకమైనది వైఎస్సార్ ఆరోగ్యశ్రీ లో ఉచిత చికిత్స ల పరిమితిని 25 లక్షలకు పెంచడానికి కేబినెట్ ఆమోదం. ఇప్పటివరకూ 5 లక్షలుగా ఉన్న ఈ పరిమితిని ఏకంగా ఐదు రెట్లు పెంచి 25 లక్షలకు తీసుకెళ్లే నిర్ణయానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ నెల 18న రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ లబ్దిదారులకు కొత్త కార్డుల్ని ఇవ్వబోతున్నారు. ఈ నేపథ్యంలో పరిమితి కూడా పెరగడం ఊరట కలిగించే నిర్ణయంగా చెప్పుకోవచ్చు.

6లో ▶

# రిమ్స్ రగడ



**ఆదిలాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆదిలాబాద్ రిమ్స్‌లో విద్యార్థులపై దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. రెండో రోజు కూడా విధులను బహిష్కరించిన జూనియర్ డాక్టర్లు ఆందోళనకు దిగారు. అయితే ఈ దాడి ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వైద్య విద్యార్థులపై దాడి చేయడానికి వచ్చిన దుండగులు డైరెక్టర్ రాథోడ్ జై సింగ్ పంపిస్తేనే వచ్చినట్టుగా చెప్పిన ఓ వీడియోను రిమ్స్ వైద్య విద్యార్థులు బయట పెట్టారు. అయితే సాక్ష్యాధారాలతో సహా డైరెక్టర్ దారుణాన్ని బయటపెట్టినా కూడా అధికారులు స్పందించరా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డైరెక్టర్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రాంతి, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్ లైసెన్స్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అయితే విద్యార్థులపై దాడి ఘటనపై రిమ్స్‌లో కమిటీ విచారణ ముగిసింది. నేడు ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. అయితే రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై

6లో ▶

# ఢిల్లీలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో ఓబిసీ నేతల చర్చలు





**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో భారతీయ ఓబీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షులు కే.కోటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి అనంచిన్ని వెంకటేశ్వరావు, దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ పాశం యాదగిరి, ఉభయ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ శివ నారాయణలతో ఢిల్లీ హర్యానా భవన్ లో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఓబిసీ సమాఖ్య సభ్యులు పలు విషయా లను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే, నాన్ ఏసీ ఎక్స్ ప్రెస్ బస్సుల వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. కుల గణన వెంటనే చేపట్టాలని వారు కోరారు. సర్పంచ్, జెడ్పీటీసీ, మండల, స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజిక తరగతుల రిజర్వేషన్లకు ఈ కుల గణనను ప్రాతిపదికగా తీసుకోవాలని కోరారు. ఉద్యోగాల భర్తీకి నియోజకవర్గాల వారీగా ప్రాతినిధ్యం ఉన్నప్పుడే అనమానతలు తగ్గుతాయిని చెప్పారు. పది జిల్లాలను 33 జిల్లాలుగా చేసిన తర్వాత, సిబ్బందిని పెంచకుండా, పది జిల్లాల సిబ్బందినే సర్దుబాటు చేశారని వివరించారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం, మిషన్ కాకతీయ తదితర లోపాలపై సమగ్ర విచారణ కమిషన్ ను నియమించి వాస్తవాలు వెల్లడించాలని ప్రతి గ్రామానికి రక్షిత మంచినీరు ఇవ్వాలన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీలో అనేక అవక తవకలు జరిగాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. అలాగే,

6లో ▶

## హెచ్ఎండీఏ జేసీగా
# ఆమ్రపాలి బాధ్యతలు

**- ప్రభుత్వ ఆలోచన అదేనా?**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ జాయింట్ కమిషనర్‌గా ఆమ్రపాలి కాటా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. హెచ్ఎండీఏ కార్యదర్శి చంద్రయ్య, చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ డాక్టర్ బీ ప్రభాకర్ ఐఎఫ్ఎస్, ఎస్టేట్ ఆఫీసర్ కిషన్ రావు, ప్లానింగ్ డైరెక్టర్లు విద్యాధర్, శ్రీనివాస్, లీగల్ స్పెషలిస్ట్ యశస్వి సింగ్ లతోపాటు హెచ్ఎండీఏ అధికారులు, సిబ్బంది జాయింట్ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమ్రపాలి మాట్లాడుతూ.. హెచ్ఎండీఏ ఉద్యోగుల సహకారంతో మరిన్ని కొత్త ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశం ప్రభుత్వం తనకు కల్పించిందని తెలిపారు. ఆ తర్వాత మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇంఛార్జీ మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ)గా ఆమ్రపాలి బాధ్యతలు చేపట్టారు. అధికారులతో చర్చించారు.

కాగా, హైదరాబాద్ అభివృద్ధిలో కీలకమైన హెచ్ఎండీఏపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే హెచ్ఎండీఏకు ఉన్నత పరిపాలన అధికారిగా కమిషన్ మాత్రమే ఉండగా తాజాగా, జాయింట్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలిని ప్రభుత్వం

6లో ▶

# కొత్త రేషన్ కార్డుల జారీలో కదలిక

**- మంత్రి రివ్యూలో కీలక ఆదేశాలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కొత్త రేషన్ కార్డులు కావాలనుకునేవారి నుంచి త్వరలోనే అప్లికేషన్లు స్వీకరించాలని నిర్ణయించింది. ఇందుకోసం విధివిధానాలను కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించనుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో నీటి పారుదల, సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులపై కూడా అధికారులతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని నెలలుగా రేషన్ తీసుకోని కార్డులు ఉంచాలా.. తీసేయాలా అనేదానిపై అధికారులతో చర్చలు చేశారు. అసలైన అర్హులకే కార్డులుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కొత్త కార్డులకు ఎవరు అర్హులనే దానిపై చర్చలు కొనసాగాయి. సంక్షేమ పథకాలకు, రేషన్ కార్డులకు అనుసంధానం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు అనుసంధానిస్తే కార్డుల సంఖ్య పెరిగే అవకాశం ఉందనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. కొత్త కార్డుల జారీకి ఆదాయ పరిమితి ఎంత విధించాలనే దానిపై ఈ వారంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అది ఓ కొలిక్కి వస్తే కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులు ఫలించనున్నాయి. గత 9 ఏళ్లుగా కొత్త రేషన్ కార్డులు జారీ కాని సంగతి తెలిసిందే.

### రూ.500 కే వంట గ్యాస్ పైనా చర్చ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా త్వరలో మహాలక్ష్మి పథకం కింద రూ.500 కు వంట గ్యాస్ సిలిండర్ ఇచ్చే అంశంపై కూడా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించారు. రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరణ రేషన్ లబ్దిదారులకు నాణ్యమైన బియ్యం సరఫరా అంశాలను కూడా మరోసారి చర్చించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, సివిల్ సప్లయ్ కమిషనర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## భార్య, ఇద్దరు పిల్లలను చంపి

# కలెక్టర్ గన్ మెన్ ఆత్మహత్య

**- సిద్ధిపేట జిల్లాలో దారుణం**



సిద్ధిపేట (ప్రశ్న న్యూస్) సిద్ధిపేట జిల్లా చిన్నకోదూరు మండలం రామునిపట్లలో శుక్రవారం దారుణం జరిగింది. భార్య, ఇద్దరు పిల్లలను చంపిన కలెక్టర్ గన్ మెన్ అనంతరం గన్ తో తానూ కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సిద్ధిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ వద్ద గన్ మెన్ గా పని చేస్తున్న ఆకుల నరేష్, తన భార్య చైతన్య, కుమారుడు రేవంత్, కుమార్తె హిమశ్రీతో కలిసి చిన్నకోదూర్ లోని రామునిపట్లలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం నరేశ్ విధులకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉన్నాడు. తన వెంట తెచ్చుకున్న 9 ఎంఎం పిస్టల్ తో భార్య, పిల్లలను కాల్చేశాడు. అనంతరం తానూ కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విధులకు రాకపోవడంతో అనుమానం వచ్చిన సిబ్బంది ఇంటికి వెళ్లి చూడగా రక్తపు మడుగులో ఉన్న నలుగురిని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వీరి ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమా.? లేక కుటుంబ కలహాలు కారణమా.? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా.? అని ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా విషాదం నెలకొంది.

## ప్రభుత్వ విప్ లుగా నలుగురి ఎమ్మెల్యేల నియామకం

- సర్కారు కీలక ఉత్తర్వులు
- తెలంగాణలో మొదటిసారి ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం
- తనదైన నిర్ణయాల తీసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి
- ప్రభుత్వ విప్‌ల నియామకంలో కొత్తవారికి ప్రాధాన్యత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ వినూత్న నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా, ప్రభుత్వ విప్‌ల నియామకంలోనూ కొత్త సంప్రదాయానికి కాంగ్రెస్ సర్కారు శ్రీకారం చుట్టింది. మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచినవారిని విప్‌లుగా నియమించింది. ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, రాంచందర్ నాయక్, బీర్ల ఐలయ్యలను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఇటీవల ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుంచి బీర్ల ఐలయ్య వేములవాడ నియోజకవర్గం నుంచి ఆది శ్రీనివాస్ ధర్మపురి నియోజకవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్, డోర్నకల్ నియోజకవర్గం నుంచి రాంచందర్ నాయక్ గెలుపొందారు. వీరంతా మొదటిసారి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టినవారే. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఇద్దరు (అడ్లూరి లక్ష్మణ, ఆది శ్రీనివాస్), ఉమ్మడి నల్లగొండ నుంచి బీర్ల ఐలయ్య, ఉమ్మడి వరంగల్ నుంచి రాంచందర్ నాయక్‌లకు అవకాశం కల్పించింది. ఇక, చీఫ్ విప్‌లుగా ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వివేక్, వేముల వీరేశం పేర్లను ప్రభుత్వం పరిశీలిస్తుంది. పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత వరుస సమావేశాలతో సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలు అమలు చేసేందుకు వీలుగా కూడా ఐఏఎస్ బదిలీలు, నియామకాలు చేపట్టారు. పైరవీల కంటే పనితీరుకే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. అధికారుల గత చరిత్ర, పారదర్శకత, సమర్ధతలే ప్రామాణికంగా బదిలీలు, నియామకాలు ఉండాలని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలోనే ఈ కసరత్తు జరిగింది. అలాగే, గత ప్రభుత్వంలో సలహాదారులుగా ఉన్న ఏడుగురి నియామకాలు రద్దు చేశారు. తన టీంలో అంతా నిఖార్సైన ఆఫీసర్లను ఆయన నియమించుకుంటున్నారు. ఇన్నాళ్లూ పక్కనబెట్టిన పవర్ ఫుల్ ఆఫీసర్లు ఇప్పుడిప్పుడే మళ్లీ యాక్టివ్ అవుతున్నారు. వస్తూనే తమ ప్రాధాన్యాలేంటో చెప్పేస్తున్నారు. దీంతో పాలనలో పరిస్థితులు మారిపోతున్నాయన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

## ఫైళ్ల గల్లంతు, ధ్వంసంపై

# సీఎం రేవంత్ సీరియస్

**- క్రిమినల్ కేసులకు ఆదేశం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతన్న క్రమంలో వివిధ శాఖల్లో ఫైళ్ల గల్లంతు, ధ్వంసంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఫైళ్ల నిర్వహణపై ముఖ్య కార్యదర్శులు, శాఖాధిపతులకు విధి విధానాలు జారీ చేసింది. ఫైళ్ల గల్లంతు, ధ్వంసం విషయంలో బాధ్యులైన అధికారులను క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో శాఖలవారీగా ఫైళ్ల వివరాలను నమోదు చేయాలని సీఎస్ శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. ఫైల్ మాయమైతే సంబంధిత అధికారులపై క్రిమనల్, శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఫైళ్ల నిర్వహణపై డిసెంబర్ 18లోగా నివేదిక ఇవ్వాలని సీఎస్ ఆదేశించారు. కాగా, రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో వివిధ శాఖల్లోని కీలక ఫైళ్లను కొందరు అదికారులు గల్లంతు, ధ్వంసం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఫర్నీచర్ తోపాటు ఫైళ్లను కూడా ఎత్తుకెళ్లే ప్రయత్నం జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో గత ప్రభుత్వంలో పనిచేసిన కొందరు అధికారులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ఫలితాలకు ఒక్క రోజు ముందు టూరిజం కార్పొరేషన్ భవనంలో అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో ఫర్నీచర్ తోపాటు పలు కీలక ఫైళ్లు కూడా కాలిపోయాయి. దీంతో ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే సీఎం వరుస ఘటనలపై సీరియస్ అయినట్లు తెలుస్తోంది.

### మాజీ డీఎస్పీ నళిని ఉద్యోగం ఇవ్వాలంటూ సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ డీఎస్పీ నళినికి ఆసక్తి ఉంటే ఆమెను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీని సీఎం రేవంత్ ఆదేశించారు. డిసెంబర్ 15వ తేదీ శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్, పోలీస్ శాఖపై సీఎం సమీక్షించారు. పారదర్శకంగా, అవకతవకలు లేకుండా పోలీస్ పోలీస్ నియామకాలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ఇప్పటి వరకూ చేపట్టిన పోలీసు నియామకాలపై నివేదిక ఇవ్వాలని చెప్పారు. వెంటనే హోంగార్డు నియామకాలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ విధుల్లో హోంగార్డులను ఉపయోగించుకోవాలని సూచించారు. పోలీస్, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు రెసిడెన్సీ పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. తెలంగాణ కోసం నళిని తన ఉద్యోగానికి రాజీనామా చేశారని ఆమెకు ఉద్యోగం చేయాలని ఆసక్తి ఉంటే వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు సీఎం రేవంత్. నళినికి అదే ఉద్యోగాన్ని ఇవ్వడానికి పోలీసు శాఖలో నిబంధనలు అడ్డు వస్తే.. ఇతర ఉద్యోగం ఇవ్వాలని స్పష్టం చేశారు. నళినికి అదే హోదాలో ఇతర శాఖలో ఉద్యోగం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కాగా, తెలంగాణ ఉద్యమ సమయంలో డీఎస్పీ నళిని తన ఉద్యోగాన్ని వదులుకున్న విషయం తెలిసిందే.

# దీన్నే మాట తప్పడం అంటారు

- అంగన్ వాడీ కార్యకర్తల సమ్మెకు జనసేన మద్దతు
- ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలన్న పవన్ కల్యాణ్
- విపక్ష నేతగా ఉన్నప్పుడు రూ.1000 ఎక్కువ ఇస్తామన్నారని వెల్లడి
- అధికారంలోకి వచ్చాక రూ.1000 తక్కువగా ఇస్తున్నారని ఆరోపణ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా అంగన్ వాడీ కార్యకర్తలు, సహాయకులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మద్దతు పలికారు. అంగన్ వాడీ కార్యకర్తలు, హెల్పర్ల ఆర్థిక ఇబ్బందులపై మానవతా దృక్పథంతో స్పందించాలని ప్రభుత్వానికి హితవు పలికారు. ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే వేధింపులకు గురిచేస్తారా? అని ప్రశ్నించారు. అంగన్ వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు పొరుగు రాష్ట్రాల కంటే రూ.1000 ఎక్కువగా ఇస్తామని విపక్ష నేతగా ఉన్నప్పుడు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక వెయ్యి రూపాయలు తక్కువగా వేతనం ఇవ్వడాన్ని ఏమనాలి? అంటూ పవన్ కల్యాణ్ నిలదీశారు. దీన్నే మాట తప్పడం అంటారు అని ఎద్దేవా చేశారు. ఈ విషయాన్ని గుర్తు చేసేలా నిరసన తెలియజేస్తుంటే వేధింపులకు గురి చేయడం పాలకుల నైజాన్ని తెలియజేస్తోందని విమర్శించారు.

అంగన్ వాడీ కేంద్రాల తాళాలు బద్దలుకొట్టి పంచనామాలు చేస్తామని చిరుద్యోగులను బెదిరిస్తున్నారని పవన్ కల్యాణ్ ఆరోపించారు. "రాష్ట్రంలో 52 వేల అంగన్వాడీ కేంద్రాల్లో లక్ష మందికి పైగా మహిళలు కార్యకర్తలుగా, హెల్పర్లుగా నామ మాత్రపు వేతనానికే పనిచేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వేతనం పెంచాలి. అదే విధంగా సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ విధానాన్ని వీరికి వర్తింపజేయాలి. ఈ చిరుద్యోగుల ఆర్థిక ఇబ్బందులపై మానవతా దృక్పథంతో స్పందించాలి. అంగన్ వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చేస్తున్న నిరసన కార్యక్రమాలకు జనసేన పార్టీ మద్దతు ప్రకటిస్తోంది. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం" అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## మరో ముగ్గురు

# వైసీపీ ఎమ్మెల్యేలకు షాక్

**- కొత్త ఇంఛార్జ్‌ల నియామకం**



అమరావతి (ప్రశ్న న్యూస్) వైసీపీలో అభ్యర్దుల పైన సీఎం జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. తొలి విడతలో 11 మందిని మార్చిన పార్టీ నాయకత్వం రెండో జాబితా సిద్దం చేసింది. తూర్పు గోదవరి జిల్లాలో మూడు నియోకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చేందుకు నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇందులో ఒక స్థానం ప్రస్తుత ఎంపీకి ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో పాటుగా మరో 15 స్థానాల వరకు మార్పులు - చేర్పులు ఖాయమని తెలుస్తోంది.

### ఇంఛార్జ్‌ల మార్పు

వైసీపీలో నియోజకవర్గ ఇంఛార్జ్ ల మార్పులు కొనసాగుతున్నాయి. తాజాగా తూర్పు గోదావరిలో ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చటం ఖాయమని తెలుస్తోంది. వారితో పార్టీ నాయకత్వం చర్చలు చేస్తోంది. వారికి ప్రత్యామ్నాయ అవకాశాల పైన సంప్రదింపులు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం పిఠాపరం ఎమ్మెల్యేగా ఉన్న పెండం దొరబాబు స్థానంలో కాకినాడ ఎంపీ వంగా గీతకు నియోజకవర్గ ఇంఛార్జ్ గా బాధ్యతలు కేటాయింపు ఖాయమైంది. దీనికి సంబంధించి గీతకు క్యాంపు కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది. 2009లో ప్రజారాజ్యం నుంచి వంగాగీత పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచారు. టీడీపీ నుంచి వర్మ, జనసేన నుంచి ఉదయ్ శ్రీనివాస్ ఇక్కడ సీటు కోసం ప్రయత్నిస్తున్నారు.

### ఎమ్మెల్యేగా గీత..ఎంపీగా కన్నబాబు

కాకినాడ ఎంపీ స్థానం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కన్నబాబుకు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. జగ్గంపేట ఎమ్మెల్యేను మార్చటం ఖాయంగా కనిపిస్తోంది. అక్కడ ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ను మార్చాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆ స్థానంలో మాజీ ఎంపీ...సీనియర్ నేత తోట నర్సింహం పేరు ఖరారు చేసారు. తోట నర్సింహం 2014లో కాకినాడ ఎంపీగా టీడీపీ నుంచి గెలిచి పార్టీ లోక్ సభలో ఫ్లోర్ లీడర గా పని చేసారు. 2004, 2009 లో కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. 2019లో వైసీపీలో చేరి ఆయన సతీమణి తోట వాణి పెద్దాపురం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు తిరిగి జగ్గంపేట నుంచి తోట నరసింహం కు సర్వే నివేదికలు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో.. జ్యోతుల చంటిబాబుతో చర్చలు చేస్తున్నట్లు సమాచారం.

### మార్పులు -చేర్పులు

అదే విధంగా ప్రత్తిపాడు నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే పర్వతనేని పూర్ణచంద్రప్రసాద్ స్థానంలో పర్వతనేని జానకీ దేవి ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. 2019లో టీడీపీ నుంచి వరుపుల రాజా పోటీ చేసారు. ఆ తరువాత ఆయన మరణించారు. ఆయన సతీమణికి టీడీపీ ఇంఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పుడు సీటు విషయంలో వైసీపీ నాయకత్వం నిర్ణయం తీసుకోవటంతో నియోజకవర్గంలో రాజకీయాలు ఏ విధంగా ఉంటాయనేది చూడాలి. ఈ మూడు నియోజకవర్గాలకు సంబంధించిన మార్పుల పైన పార్టీ అధికారికంగా నిర్ణయం ప్రకటించాల్సి ఉంది

## జిల్లాలో విక్ సిత్ భారత్ సంకల్ప్ యాత్ర ను

# విజయవంతం చేయాలి

### కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ డైరెక్టర్ పాసుమి బసుకేంద్ర





మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ డైరెక్టర్ పాసుమి బసు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు గ్రాస్ రూట్ లెవెల్ చేరుకోవాలన్నదే విక్ సిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రధాన ఉద్దేశం అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో సమావేశం మందిరంలో , అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ( రెవిన్యూ ) , జిల్లా అధికారులతో విక్సిత్ భారత్ సంకల్ప్ యాత్ర పై పౌసుమి బసు జిల్లా కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ పథకాలైన ఆయుష్మాన్ భారత్– పి ఎం జె ఏ వై, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, పీఎం విశ్వకర్మ, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్ , పీఎం పోషన్ అభియాన్, హర్ ఘర్ జల్ – జల్ జీవన్ మిషన్, సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైస్డ్ టెక్నాలజీ ఇన్ విలేజెస్ ఏరియాస్, జన్ దన్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, , నానో ఫెర్టిలైజర్ పథకాలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ అవగాహన కల్పించడంతోపాటు ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే వారు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. విక్సిత్ భారత్ సంకల్ప్ యాత్ర (కేంద్ర ప్రభుత్వ పథకాల) ప్రచార రథాలను ఈనెల 16న సాయంత్రం నాలుగు గంటలకుభారత ప్రధాని నరేంద్ర మోడి వర్చువల్ గా ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లాకు 10 ప్రచార రథాలు కేటాయించారని, అట్టి వాహనాలలో ప్రైమ్ మినిస్టర్ మెసేజ్ ఆడియో వీడియోతో ఉంటుందన్నారు. ఈనెల 16 నుండి వచ్చే నెల( జనవరి) 25 వరకు ప్రతిరోజు ఒక్కో వాహనం రెండు గ్రామపంచాయతీలకు వెళ్తుందన్నారు. అందుకు రూట్ మ్యాప్,యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు . ప్రజలు ఇట్టి క్యాంపులకు హాజరయ్యేలాచూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ 17 పథకాల గురించి అవగాహన కల్పించాలని, ఆయా పథకాలలో ఏ విధంగా లబ్ది పొందుతున్నారు, ఏ విధమైన లాభం జరుగుతుందన్నదన్నది లబ్ధిదారుల వ్యక్తిగత అనుభవాలను అందరితో పంచుకునేలా చూడాలన్నారు. ముందస్తు సమాచారం ఇచ్చి, కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. సంకల్ప్ యాత్ర విజయవంతానికి అందరూ సహకరించాలని కోరారు. ఐటీ ప్లాట్ ఫామ్ లలో ప్రి – ఈవెంట్ సమాచారాన్ని అప్లోడ్ చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విక్సిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 10 మొబైల్ వ్యాన్స్ వచ్చాయని, షెడ్యూల్ మేరకు ప్రతి వాహనం ప్రతిరోజు రెండు గ్రామపంచాయతీలను కవర్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్థాయిలో ఒకరోజు ముందుగా టామ్ టామ్ చేసి ప్రజలకు తెలియజేయాలని, అదేవిధంగా ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా పథకాలకు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికతో తమ బాధ్యతలను నిర్వహించాలన్నారు. రిపోర్ట్స్ అన్ని ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ , ఎల్ డి ఎం మూర్తి , డిఎంఅండ్ హెచ్ ఓ చందు నాయక్ , డి ఏ ఓ గోవింద్ , డి ఇ ఓ రాధా కిషన్ , డిపిఓ సాయిబాబా , జడ్పీ సీఈఓ శైలేష్, ఉద్యాన శాఖ డిడి నర్సాసయ్య , డి డబ్ల్యు ఓ, బ్రహ్మాజీ , పి డి మెప్మా ఇందిరా , డి ఏం సివిల్ సప్లై హరికృష్ణ , డి ఎఫ్ ఓ రవి ప్రసాద్ , మునిసిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ లో మాజీ కౌన్సిలర్ రాంచందర్ ముదిరాజు ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వా సత్యనారాయణ, అయ్యప్ప స్వాములు భక్తులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మోహన్ ముదిరాజు,గంగాధర్, బీఎస్ న్ కిరణ్ యాదవ్, ఉరిటీ వెంకట్ రావు, ప్రవీణ్, మాధవరం గోపాల్,మహేందర్ ముదిరాజు, రఘునాథ్, శ్రీనివాస్ గోపారాజు, నరేందర్, నాయుడు, దయనంద్, భగత్, శ్రవణ్ ,సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండో సారి మందు తాగి పట్టుబడ్డ వాహన దారుడు

### రెండు రోజుల జైలు శిక్ష విధించిన న్యాయమూర్తి




జగిత్యాల(ప్రశ్న న్యూస్) మద్యం సేవించి వాహనంతో రెండో సారి పట్టుబడ్డ వ్యక్తిని స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గంప కరుణాకర్ నిందితుడికి రెండు రోజుల జైలు శిక్ష విధించిన సంఘటన శుక్రవారం జగిత్యాలలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఈ నెల 4 న జగిత్యాల లో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించిన కుడిసెల తిరుపతి పట్టుబడ్డారు. గతంలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించిన తిరుపతి పట్టుబడగ కౌన్సిలింగ్ ఇచ్చి వదిలిపెట్టినట్లు ట్రాఫిక్ ఎస్.ఐ. రామచంద్రము పేర్కొన్నారు. రెండోసారి పట్టుబడ్డ తిరుపతిని జగిత్యాల స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ న్యాయమూర్తి గంప కరుణాకర్ ముందు హాజరుపరుచగా రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఎస్.ఐ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్.ఐ. రామచంద్రము మాట్లాడుతూ తొలిసారి తాగి పట్టుబడ్డ వారికి కాన్సిలింగ్ ఇచ్చి వదిలిపెట్టినట్లు పేర్కొన్నారు. రెండవసారి మందుతాగి పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుందని ఎస్.ఐ. పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడి కోర్టుకు రాకుండా తప్పించుకుని తిరుగుతున్న వారందరినీ త్వరలో పట్టుకొని కోర్టులో హాజరుపరుస్తామని ట్రాఫిక్ ఎస్.ఐ పేర్కొన్నారు.

# మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

జగిత్యాల(ప్రశ్నా న్యూస్) జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళా స్వశక్తి సంఘాల రుణ మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ శాఖల తరపున మహిళా సంఘాలకు 15 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయడం సంతోషమని మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడుతూ ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా మరికొంత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. ప్రభుత్వం మరియు బ్యాంకుల ద్వారా అనేక పథకాలు, రుణాలు అందిస్తున్నామని, వాటిని అందిపుచ్చుకొని ఆర్థికంగా వృద్ధి సాధించాలని ఇందుకోసం తమకు నచ్చిన రంగంలో, అనుభవం ఉన్న రంగాల్లో బ్యాంకులు అందించే రుణ సదుపాయాలను పొంది యూనిట్లు ప్రారంభించి ఇతరులు అభినందించేలా, స్ఫూర్తిని పొందేలా కార్యచరణ రూపొందించు కోవడమే కాకుండా తగిన కృషి చేయాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజినల్ డిప్యూటీ రీజనల్ హెడ్ శివ కోటయ్య మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ద్వారా మహిళలకు తాము అందించే వివిధ పథకాల గురించి వివరించడమే కాకుండా వ్యాపార, వాణిజ్య సంస్థలను ఏర్పాటు చేయాలనుకునే మహిళలకు త్వరితగతిన రుణాలు అందిస్తామని మరింత ఎక్కువ మంది ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పొన్న వెంకట్ రెడ్డి, సెర్ప్ డిపిఎం మాణిక్ రెడ్డి, మెప్మా ఏఓ శ్రీనివాస్, యూబీఐ ఛీఫ్ మేనేజర్ సరళ్ గుప్తా, వివిధ శాఖల మేనేజర్లు, సెర్ప్, మెప్మా సిబ్బంది వివిధ



మండలాల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ జన్మదిన వేడుకలు



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి రాం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, సంబురాలు నిర్వహించారు. మధు యాష్కీ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. కేక్ తినిపించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సోనియా గాంధీ నాయకత్వం లో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ని కేంద్రం లో అధికారంలోకి తీసుకు వచ్చేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న మధు యాష్కీ గౌడ్ ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం , బండ శంకర్ , రఘువీర్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండ మధు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మరియు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా జీవన్ రెడ్డి

### – బరిలోకి దింపే యోచనలో కాంగ్రెస్ అధిష్టానం



జగిత్యాల(ప్రశ్న న్యూస్)కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కరీంనగర్ ఎంపీగా బరిలో దిగే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ అధిష్టానం కూడా ఆయన పేరును పరిశీలిస్తోందట. గతంలో కరీంనగర్ ఉప ఎన్నికల్లో బరిలోకి దిగి గట్టి పోటీ ఇచ్చారు జీవన్ రెడ్డి. తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయినప్పటికీ ఇప్పుడు మరోసారి జీవన్ రెడ్డిని రంగంలోకి దించేందుకు కాంగ్రెస్ సుముఖంగా ఉందని తెలుస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కరీంనగర్ ఎంపీగా బరిలో దిగే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ అధిష్టానం కూడా ఆయన పేరును పరిశీలిస్తోందట. గతంలో కరీంనగర్ ఉప ఎన్నికల్లో బరిలోకి దిగి గట్టి పోటీ ఇచ్చారు జీవన్ రెడ్డి. తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయినప్పటికీ, ఇప్పుడు మరోసారి జీవన్ రెడ్డిని రంగంలోకి దించేందుకు కాంగ్రెస్ సుముఖంగా ఉందని తెలుస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా జీవన్ రెడ్డిని పోటీ చేయించాలని కోరుతున్నారు. దీంతో మరి కొన్ని రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. కరీంనగర్ ఎంపీ స్థానంపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఇక్కడి నుంచి విజయం సాధించారు. తరువాత వరుసగా 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలువలేక పోయింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నాలుగు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో మరోసారి కాంగ్రెస్ జెండా ఎగుర వేసేందుకు ప్లాన్ చేస్తోంది. అయితే, బలమైన నేత కోసం అన్వేషణ మొదలు పెట్టింది హస్తం పార్టీ. గతంలో జీవన్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ ఉప ఎన్నికల్లో కేసిఆర్ పై పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చి, కేవలం 15 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జీవన్ రెడ్డికి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జీవన్ రెడ్డి జగిత్యాల నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. అయితే, ఓడిపోయినప్పటికీ, ఎక్కడ తగ్గలేదు. పలు అంశాలపై మాట్లాడుతున్నారు. రైతు భరోసా, రుణ మాఫీ తదితర అంశాల గురించి గట్టిగానే వాయిస్ వినిపిస్తున్నారు. అంతేకాకుండా.. బీఆర్ఎస్ పై తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. ఓటపై గురించి ఆలోచించకుండా జనంలో ఉంటున్నారు. ఇక కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో భారతీయ జనతా పార్టీ, బీఆర్ఎస్ బలంగా ఉన్నాయి. ఇక్కడ నుంచి మరోసారి సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్ బీజేపీ తరుఫున పోటీ చేయనున్నారు. బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ వినోద్ కుమార్ బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే, ఈ ఇద్దరు అభ్యర్థులు ఎన్నికల పనిని కూడా ప్రారంభించారు. అయితే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ మూడవ స్థానానికి పరితమైంది. ఈసారి ఇక్కడ గెలిచేందుకు ప్లాన్ చేస్తోంది. ఇదిలావుంటే ఇప్పటివరకు ఇక్కడ రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎంపీగా వి జయం సాధించలేదు. ఈ నియోజకవర్గంలో రెడ్డిల ఓట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఈసారి సీనియర్ నేతగా ఈ అంశం జీవన్ రెడ్డికి కలిసి వస్తుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇక జీవన్ రెడ్డి బరిలోకి దిగుతే, కరీంనగర్‌లో త్రిముఖ పోరుగా ఉండే అవకాశాలు ఉన్నాయి. బండి సంజయ్, ఇప్పటికే ఎన్నికల రంగంలోకి దిగారు. డిసెంబర్ నెలలో 20 వేల మంది కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళం నిర్వహించేందుకు ప్లాన్ చేశారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచీ పోటీ చేసి ఓడిపోయారు. రెండవ సారి గెలించేందుకు దూకుడు పెంచుతున్నారు.

మాజీ ఎంపీ వినోద్ కుమార్ కూడా ఈసారి గెలవాలని పట్టుదలతో ఉన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. అయితే కాంగ్రెస్ మాత్రం, తాజా రాజకీయ పరిణమాలను గమనిస్తుంది. మొత్తానికి మూడు పార్టీలు,కరీంనగర్‌లో జెండా ఎగురవేసేందుకు ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నాయి.

## అమ్మవారిని ఆరాధిస్తూ

# భక్తిమార్గంలో నడవాలి

### – ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ స్వరూప

**జగిత్యాల :** ప్రస్తుత సమాజంలో మానవ సంబంధాలకు విలువలేకుండా పోయిన సందర్భంలో ప్రతి ఒక్కరు లలితా అమ్మవారిని ఆరాధించి భక్తిమార్గంలో పయనించాలని 108 శ్రీచక్ర లాలితమత ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప అన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహి లాలితమత ఆలయంలో శుక్రవారం మహిళలు లలితసహస్రనామ స్తోత్ర పారాయణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో శుక్రవారం దేవాలయంలో ఉదయం 11 గంటలకు ఆలయంలో ప్రతిష్టించిన 108 శ్రీ చక్రాలకు సుహాసినిలు కుంకుమ పూజలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

# జాతీయ స్థాయిలో కో కో

## - క్రీడలకు ఎంపికైన కోరుట్ల రామకృష్ణ కళాశాల విద్యార్థి శ్రీపాల్

**కోరుట్ల :** కేరళ రాష్ట్రం లోని కాలికట్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 26, 2023 నుండి డిసెంబర్ 30 వరకు జరగబోయే ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కోకో టోర్నమెంట్ 2023 -24 లో శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ జట్టులో కోరుట్ల పట్టణానికి చెందిన రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న కొడిమ్యాల శ్రీపాల్ ఎంపికయ్యాడు. జాతీయస్థాయిలో జరిగే ఈ క్రీడలకు కోరుట్ల విద్యార్థి ఎంపిక కావడం పట్ల శ్రీ పాల్ ను కళాశాల యాజమాన్యం అభినందించారు . ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ,డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ఫిజికల్ డైరెక్టర్ దయాత్రి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నోరూరించిన ఆహారోత్సవం

**హైదరాబాద్** థాయ్ రుచి సుగంధ ద్రవ్యాలు మూలికల ఆకర్షణీయమైన సారాంశాన్ని స్థానిక రుచికరమైన వంటకాలతో మిళితం చేసి కొత్త మెనూనూ సోమాజిగూడలోని మెర్క్యూరీ హోటల్లో ప్రారంభించారు.గ్రిల్, డీమ్సుము, స్టాటర్ల సమ్మేళనంతో భోజన ప్రియుల అభిరుచికి అనుగుణంగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రుచికర మైన థాయ్ వంటకాలతో పాటు హైదరాబాదీ హలీమ్, సుగంధ బిర్యానీ ఇక్కడ ఉన్నట్లు హోటల్ జనరల్ మేనేజర్ పరాగ్ షా తెలిపారు. మెనూ కొత్త భోజన అనుభవాన్ని అందించడానికి రూపొందించారు. ఈ సందర్భంగా మెర్క్యూరీ హైదరాబాద్ కేసీపీ జనరల్ మేనేజర్ పరాగ్ షా మాట్లాడుతూ గ్రిల్స్,డిమ్ సమ్లు, స్థానిక స్టార్టర్ల సమ్మేళనంతో సహా అనేక రకాల ఎంపిక చేసి పసందైన రుచులను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

# మధురానగర్‌లో భారీ చోరీ

**హైదరాబాద్** మధురా నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లా రెడ్డి గూడ అలీ నగర్ లో తెల్లవారుజామున ఓ భవనం రెండో అంతస్థులో భారీ చోరీ జరిగింది. దొంగతనం చేసే దృశ్యాలు సీసీటీవీ లో రికార్డ్ అయినయి. బాధితులు మధుర నగర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉచిత న్యాయ సలహా కేంద్రం ప్రారంభం

**రంగారెడ్డి** ఉచిత న్యాయ సలహా కేంద్రం సేవలు వినియోగించుకోవాలని మాజీ ఎం.పి, కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్. బి. నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కీ గౌడ్ కోరారు. ఈ రోజు ఎల్.బి నగర్ లోని శివపురి కాలనీలో మధు యాష్కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.
అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఈ ఉచిత న్యాయ సలహా కేంద్రం ఏర్పాటైందన్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఇక్కడి ప్రజలకు సేవచేయడమే లక్ష్యంగా ఉంటామన్నారు. ఈ సలహా కేంద్రం నియోజకవర్గ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది అన్నారు. న్యాయ సలహా కేంద్రం ఫోన్ నంబర్లు అందరికి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ న్యాయ సలహా కేంద్రంలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల మధ్య, ప్రతి శనివారం ఉదయం 11 గంటల నుంచి 1 గంటల వరకు న్యాయ నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. కావునా ఇట్టి సదావకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ న్యాయ సలహా కేంద్రాన్ని హైకోర్టు న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ చలకాని వెంకట్ యాదవ్ సమన్వయం చేస్తారని చెప్పారు.

# ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మాజీ మంత్రి పుష్పలీల అభినందనలు

**హైదరాబాద్ :** తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా పదవీ బాద్యతలు స్వీకరించిన మల్లు బట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ మంత్రి కే.పుష్పలీల శాసనసభ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పుష్పలీల మాట్లాడుతూ నేడు శాసన సభ కలకలలాడుతూ ఇందిరమ్మ రాజ్యాన్ని తలపిస్తునదన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 పతకాలను అమలుచేసి తీరుతామని,ఇప్పటికే2 పతకాలు అమలులోకి వచ్చాయని మరో రెండు రోజుల్లో మరో రెండు పతకాలు అమలులొకి రానున్నాయని, 100 రోజుల్లో మొత్తం పతకాలు అమలు చేసి ప్రజల అభిస్తాన్ని చూరగోనగలమన్న ఆశాబావాన్ని పుష్పలీల వ్యక్తం చేసారు.

## ప్రభుత్వ విప్‌లుగా నలుగురు ఎమ్మెల్యేలను నియామకం

**హైదరాబాద్ :** ప్రభుత్వ విప్‌లుగా నలుగురు ఎమ్మెల్యేలను నియమించింది ప్రభుత్వం. ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్‌గా నియామకం అయ్యారు. చీఫ్ విప్‌గా మల్ రెడ్డి రంగారెడ్డి, వివేక్, వేముల వీరేశం పేర్లను ప్రభుత్వం పరిశీలిస్తుంది.

# బుడగ జంగాల సమస్యలు పరిష్కరిస్తాం

**నంద్యాల** బెడ బుడగ జంగల నాయకులు మోతి జంమ్మడక తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో బుడగ జంగం కులస్తులు తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ ను కలిసి తమ సమస్యలు విన్నవించడం జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ మాట్లాడుతూస్వాతంత్ర్యం రాకముందు నుండే సంచార జాతులైన బేడ బుడగ జంగాలు కూడు,గూడు, గుడ్డ కోసం కళను నమ్ముకుని దేశ వ్యాప్తంగా తిరిగి బుర్రకథలు చెప్పే రోజులు ఇప్పటికీ గుర్తున్నాయని అన్నారు.జగన్ పాదయాత్ర సాక్షిగా బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేసురుస్తామని మాట ఇచ్చి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారని వారికి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని విమర్శించారుఅన్ని రంగాల్లో వెనుకబడిన బుడగ జంగాలకు ఎస్సీలకు ఇచ్చినట్టే అనేక సంక్షేమ పథకాలు వివాహ కానుక నలభై వేల రూపాయలు విదేశాల్లో విద్యా అభ్యసించడాని పది లక్షల రూపాయలు అందించిన ఘనత నారా చంద్రబాబుదని గుర్తు చేశారుబుడగ జంగాలకు ఉరితాడుగా మారిన 2008నాటి జిఓ 144ను రద్దుచేసి, దాని స్థానంలో కొత్త జిఓ ఇచ్చి ఎస్సీ సర్టిఫికెట్లు ఇచ్చేలా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామనితెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల్లో మాదిరిగానే బుడగ జంగం కులస్తులకు ఎస్సీజాబితాలో చేర్చేందుకు జెసి శర్మ కమిషన్ ఇచ్చిన నివేదికపై కాలయాపన చేయకుండా దానిని ఆమోదించి, కేంద్రానికి పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**బద్వేలు** గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని పేర్కొన్నారు.శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదంలో మరణించిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి బద్వేల్ లోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాదన విజయ కుమార్, కె.శ్రీనివాసులు, ముడియం చిన్ని లు మాట్లాడుతూ సాధారణ ఉపాధ్యాయ వృత్తి నుండి ఉపాధ్యాయ నేతగా అంచెలంచెలుగా ఎదిగిన షేక్ సాబ్జి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, ఉపాధ్యాయుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. సర్వీసులో ఉండగానే ఉద్యోగానికి రాజీనామా చేసి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించాడని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా ఉంటూ నిరంతరం ప్రజా ఉద్యమాలలో పాల్గొంటున్నారన్నారు. అటు శాసనమండలిలోనూ, ఇటు శాసనమండలి బయట నిరంతరం ప్రజా గొంతుకగా ఉంటూ ప్రజల పక్షాన, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తున్నారన్నారు. నేడు సైతం అంగన్వాడీల సమ్మెకు వెళ్లి వస్తూ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్నారు. ఎమ్మెల్సీగా ఉంటూ సాధారణ జీవితం గడిపిన షేక్ సాబ్జి, ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక, విద్యార్థి, యువజనుల పక్షాన పలు పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ నిర్బంధాలను సైతం ఎదుర్కొన్నాడని తెలిపారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటుగానే ఉంటుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్ పట్టణ నాయకులు రమణారెడ్డి ఆంజనేయులు కెవిపిఎస్ నాయకులు రాయప్ప ఓబయ్య తదితరులు పాల్గొన్నారు

# సమ్మె బాట పట్టిన అంగన్వాడీలు

**- చర్చలు విఫలం విధులు బహిష్కరణ.**

**- నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన రాష్ట్ర కమిటీ**

**చాగలమర్రి** ఏఐటీయూసీ.. సిఐటియుసి సంయుక్త ఆధ్వర్యంలో సమ్మె కొనసాగింపు.. డిమాండ్లు నెరవేరేవరకు... ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు సమ్మె కొనసాగింపు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏఐటీయూసీ, సీఐటీయూసీ అనుబంధ సంఘలైన అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన నిరోధిక సమ్మె మంగళవారం నుండి ప్రారంభమైంది. స్థానిక అడ్డవాగు అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ, సుజాత ఇందుమతి, వహీదా, అంగన్వాడి సహాయకుల నాయకురాలు గుర్రమ్మ,సిఐటియుసి నాయకురాలు సంజమ్మ, పద్మ,నాగమణి ఆధ్వర్యంలో చాగలమర్రి మండలంలోని వివిధ గ్రామాల నుండి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు సహాయకులకు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందని, హామీలు నెరవేర్చకుండా చర్చల పేరుతో పిలిచి అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలను మూసి, నిరోధిక సమ్మె చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. కనీస వేతనాలు 26 వేలు ఇస్తూ తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇస్తూ వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్పు చేయాలన్నారు.పమోషన్ లో వయోపరిమితి 50 సంవత్సరాలు పెంచాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేసి అన్ని యాప్ లు కలిపి ఒకే యాప్ గా మార్చాలి అన్నారు. సర్వీసులో ఉండి మృతి చెందిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్ల అద్దెలు, 2017 సంవత్సరం నుండి టీఏలు బిల్లులు ఇతర బకాయలు పెండ్డింగ్ లో ఉన్న వాటిని వెంటనే ఇవ్వాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ సౌకర్యం కల్పిస్తూ రిటైర్మెంట్ వయసు 62 వరకు పెంచాలని సంక్షేమ పథకం అమలు చేయాలని కోరారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారము సరఫరా చేయాలని వారు కోరారు. ఈ సమ్మెలో చాగలమర్రి పట్టణంలోని అంగన్వాడీ కార్య కర్తలు, అంగన్వాడీ సహాయకులు. మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడి కేంద్రాల అంగన్వాడి కార్యకర్తలు అంగన్వాడి సహాయకులు పాల్గొన్నారు.

## స్కూల్‌కు వెళ్లిన పిల్లలను తీసుకొచ్చి మరీ చంపాడు

**సిద్దిపేట** సిద్దిపేట కలెక్టర్ గన్మెన్ నరేశ్ ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమని సీపీ శ్వేత తెలిపారు. అయితే ఆన్లైన్ బెట్టింగ్ల వల్లే నరేశ్ అప్పుల ఊబిలో కూరుకుపోయారని స్థానికుల సమాచారం. ఈ క్రమంలోనే భార్యా భర్తల మధ్య గొడవ జరిగి, ఉదయం స్కూల్కు వెళ్లిన పిల్లలను కోపంతో ఇంటికి తీసుకొచ్చి మరీ నరేశ్ కాల్చి చంపినట్లు చెబుతున్నారు. ఆన్లైన్ బెట్టింగ్ కోసం నరేశ్ రూ.80లక్షల అప్పు చేసినట్లు తెలుస్తోంది.

# సామాజిక న్యాయ సాధనకు అసెంబ్లీ సాక్షీభూతమవ్వాలి..

## - స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను సత్కరించిన బీసీ రాజ్యాధికార సమితి

**హైదరాబాద్ :** తెలంగాణ శాసన సభకు మూడవ సభాపతిగా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్ గారిని బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ తమ కేంద్ర కమిటీ సభ్యులతో హైదరాబాదులోని ఆయన నివాసంలో ఘనంగా సత్కరించారు.. విద్య ఉద్యోగ పారిశ్రామిక రాజకీయ రంగాలలో పేద అట్టడుగు వర్గాలు ఎదుర్కుంటున్న పలు సవాళ్ళను ఈ సందర్భంగా దాసు సురేష్ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు..సామాజిక సమస్యల పరిష్కారాలకు అసెంబ్లీ సాక్షీభూతం అవ్వాలని, అసెంబ్లీ వేదికగా అట్టడుగు వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడానికి వెల్లువయ్యే చర్చలలో పూర్తిస్థాయిలో సహకరించవలసిందిగా స్పీకర్ ను దాసు సురేష్ విజ్ఞప్తి చేశారు..తదనంతరం దాసు సురేష్ మీడియా తో మాట్లాడుతూ మారుమూల ప్రాంతం ,కడు పేదరికం నుండి స్వశక్తితో రాజకీయంగా ఎదిగి నేడు తెలంగాణ సభాపతిగా గడ్డం ప్రసాద్ కుమార్ గారు నియమితులవడం అట్టడుగు బలహీన వర్గాల నాయకత్వానికి స్ఫూర్తిదాయకమన్నారు.. పేదల సమస్యలు తెలిసిన వ్యక్తిగా, విద్య, రాజ్యాధికారం పై అవగాహన ఉన్న వ్యక్తిగా అసెంబ్లీలో చర్చకు వచ్చే అట్టడుగు బలహీన వర్గాల సమస్యల పట్ల స్పీకర్ సానుకూలంగా వ్యవహరించడంతోపాటు అట్టి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పిస్తారన్న సంపూర్ణ విశ్వాసం తమకున్నదని దాసు సురేష్ మీడియా తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, మహిళా యువజన కన్వీనర్ స్రవంతి , పెండెం ఉపేందర్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా



**జగిత్యాల** మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు...శుక్రవారం పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళా, స్వశక్తి సంఘాల రుణ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ శాఖల తరపున మహిళా సంఘాలకు 15 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయడం సంతోషమని, మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడుతూ ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా మరికొంత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. ప్రభుత్వం మరియు బ్యాంకుల ద్వారా అనేక పథకాలు, రుణాలు అందిస్తున్నామని, వాటిని అందిపుచ్చుకొని ఆర్థికంగా వృద్ధి సాధించాలని ఇందుకోసం తమకు నచ్చిన రంగంలో, అనుభవం ఉన్న రంగాల్లో బ్యాంకులు అందించే రుణ సదుపాయాలను పొంది యూనిట్లు ప్రారంభించి ఇతరులు అభినందించేలా, స్ఫూర్తిని పొందేలా కార్యచరణ రూపొందించు కోవడమే కాకుండా తగిన కృషి చేయాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజినల్ డిప్యూటీ రీజనల్ హెడ్ శివ కోటయ్య మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ద్వారా మహిళలకు తాము అందించే వివిధ పథకాల గురించి వివరించడమే కాకుండా వ్యాపార, వాణిజ్య సంస్థలను ఏర్పాటు చేయాలనుకునే మహిళలకు త్వరితగతిన రుణాలు అందిస్తామని మరింత ఎక్కువ మంది ముందుకు రావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పొన్న వెంకట్ రెడ్డి, సెర్ప్ డిపిఎం మాణిక్ రెడ్డి, మెప్మా ఏఓ శ్రీనివాస్, యూబీఐ చీఫ్ మేనేజర్ సరళ్ గుప్తా, వివిధ శాఖల మేనేజర్లు, సెర్ప్, మెప్మా సిబ్బంది వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# పలు దేవాలయాలలో చోరీలు

**ఖమ్మం** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని పలు దేవాలయాల్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు.రాత్రి నేలకొండపల్లి మండలంలోని కొత్త కొత్తూరు గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలోకి ప్రవేశించిన దుండగులు హుండీని తెరచి దోచుకెళ్ళారు. అందులో ఉన్న 50 వేల నగదును ఎత్తుకెళ్లారు.మండలంలో పలు దేవాలయాల్లో వరుస చోరీలు జరగడంపై గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.రాత్రి జరిగిన ఘటన పై కేసు నమోదు చేసిన పోలీసులు దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# పుంగనూరులో ఉద్రిక్త పరిస్థితులు

**తిరుపతి :** పుంగనూరులో హై టెన్షన్ వాతావరణం నెలకొంది.. సదుం మండలంలో రైతుభేరి కార్యక్రమంను చేపట్టిన బిసివై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ను అడ్డుకుని పోలీసులు నోటీసులు జారీ చేశారు.. రైతుభేరి కార్యక్రమంపై హైకోర్టును రామచంద్ర యాదవ్ ఆశ్రయించడంతో రైతుభేరి కార్యక్రమంను నిర్వహించేందుకు హైకోర్టు అనుమతులు ఇచ్చిందని రామచంద్ర యాదవ్ ప్రకటించారు. అయితే రైతుభేరి నిర్వహించేందుకు వీలులేదంటూ బిసివై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ కు నోటీసులు ఇచ్చారు.. రామచంద్ర యాదవ్ ఇంటికి నలువైపులా పోలీసులు చుట్టుముట్టారు.. దీంతోపాటుగా రామచంద్ర యాదవ్ నివాసం ఉంటున్న ప్రాంతంలో పోలీసులు 144 సెక్షన్ నిర్వహించారు.. జిల్లా నలువైపులా నుండి రైతులు హాజరు కాకుండా పోలీసులు అడ్డుకోవడంతో పాటుగా, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పుంగనూరుకు అనుమతించారు. పోలీసుల తీరుపై రామచంద్ర యాదవ్ మండిపడ్డారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిరికి పందలా వ్యవహరిస్తున్నారని బోడే రామచంద్ర యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2019 ఎన్నికల అనంతరం స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి పాడిరైతులకు అన్యాయం చేస్తున్నారో విషయంపై రైతుభేరి చేపట్టామన్నారు. రైతుభేరి సభకు ప్రారంభం అయిన బోడే రామచంద్ర యాదవ్ ను పోలీసులు నోటీసులు ఇచ్చి అడ్డుకున్నారు. సభ నిర్వహించడానికి పోలీస్ శాఖ అనుమతి లేదని పోలీసులు ముందస్తుగా అడ్డుకున్నారు. అనంతరం తన నివాసంలో రామచంద్ర యాదవ్ మీడియాసమావేశం ఏర్పాటు చేసి, పెద్దిరెడ్డిపై ఘాటువ్యాఖ్యలు చేశారు. ఈనెల 4వ తేదీన రైతుభేరికి అనుమతి పత్రం అందజేస్తే పోలీసులు నిరాకరించారని, దీనిపై పూర్తి స్థాయిలో అనుమతులు ఇవ్వాలని హైకోర్టు ను ఆశ్రయించామని తెలిపారు. హైకోర్టు దీనిపై స్పందించి రైతు భేరికి అనుమతులు ఇచ్చినా? కోర్టు ఉత్తర్వులను ధిక్కరించిన పోలీసులు రైతుభేరి నిర్వహించేందుకు వీలులేదని నోటీసులు ఇవ్వడంతో పెద్దిరెడ్డి రాజ్యాంగం పుంగనూరులో అమలు అవుతుందని మండిపడ్డారు. మరో గంటలో మీటింగ్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ముందస్తు సమాచారం లేకుండా ఇప్పుడు వచ్చి అనుమతులు లేవని అడ్డుకోవడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఒక్క వ్యక్తి రాజకీయంకోసం ఎస్పీ విధుల దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. పుంగనూరు లో నియంత పాలన సాగుతుందని తెలిపారు. పుంగనూరులో రైతులను మోసం చేసి, రైతుల భూములను లాక్కోలేదా అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంత పిరికి పందా అని ఎవరు అనుకోరని, పోలీసులను అడ్డుపెట్టుకుని నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారన్నారు. పెద్దిరెడ్డి ప్రజలను, రైతులను పూర్తిగా ఇబ్బందులకు పెడుతున్నారని విమర్శలు చేశారు. ఎవరూ ఏం చేసిన పుంగనూరు నియోజకవర్గం ప్రజలపక్షాణ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కచ్చితంగా నేను రైతుభేరి కార్యక్రమం నిర్వహించి తీరుతామన్నారు. పెద్దిరెడ్డికి రాజకీయ లబ్ధి చేకూరేందుకే జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి పని చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు పెద్దిరెడ్డి ఇలాంటి చర్యలు చేస్తున్నారని అన్నారు.తప్పు చేసే పోలీసు అధికారులపై నేను పోరాటం చేస్తామన్నారు. మహిళను అర్ధరాత్రి వరకూ పోలీసు స్టేషను లో పెట్టి వేధించే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఈ ఘటనపై హ్యూమన్ రైట్స్ వద్దకు తీసుకెళ్తామన్నారు. పెద్దిరెడ్డి పాల ఫ్యాక్టరీలో ఒక్కో లీటర్ పై పది రూపాయలు దోపిడి జరుగుతుందని?. ఆ దోపిడి ఎక్కడ భయటపెడతామో అని రైతు బేరిని అడ్డుకుంటున్నారని తెలిపారు. నెలలో కోట్ల రూపాయలు పాల ద్వారా దొపిడి జరుగుతుందన్నారు. రాష్ట్రం వీళ్ళ జాగీరా అన్నట్లుగా వైసీపి ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన బిసివై పార్టీ వైసీపి ఎదుర్కొంటుందని ధీమా వ్యక్తం చేసారు. వైసీపిని ఎప్పటికైనా ఇంటికి పంపేందుకు బిసివై పార్టీ సంసిద్ధం అయిందన్నారు. పోలీసు అధికారులు చేస్తున్న ఘటనలపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎవరిది ఏ స్థాయో ప్రజలందరికి తెలుసునిపులివెందుల్లో జగన్ చేసిన తప్పుల పిర్యాదు చేసానని అన్నారు. పుంగనూరులో ప్రజాస్వామ్యం పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు.

# సిద్ధిపేట కలెక్టర్ గన్ మ్యాన్ సూసైడ్

**మెదక్ :** సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామునిపట్లలో శుక్రవారం దారుణం జరిగింది. భార్య, ఇద్దరు పిల్లలను చంపిన కలెక్టర్ గన్ మెన్ అనంతరం గన్ తో తానూ కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సిద్ధిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ వద్ద గన్ మెన్ గా పని చేస్తున్న ఆకుల నరేష్ తన భార్య చైతన్య, కుమారుడు రేవంత్, కుమార్తె హిమశ్రీతో కలిసి చిన్నకోడూర్ లోని రామునిపట్లలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం నరేశ్ విధులకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉన్నాడు. తన వెంట తెచ్చుకున్న 9 ఎంఎం పిస్టల్ తో భార్య, పిల్లలను కాల్చేశాడు. అనంతరం తానూ కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విధులకు రాకపోవడంతో అనుమానం వచ్చిన సిబ్బంది ఇంటికి వెళ్లి చూడగా రక్తపు మడుగులో ఉన్న నలుగురిని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వీరి ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమా.? లేక కుటుంబ కలహాలు కారణమా.? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా.? అని ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా విషాదం నెలకొంది.

# రాజస్థాన్ సీఎంగా భజన్ లాల్ శర్మ

**జైపూర్ :** తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన భజన్ లాల్ శర్మ రాజస్థాన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పుడు రాజస్థాన్ కొత్త సీఎంగా భజన్‌లాల్ శర్మ బాధ్యతలు చేపట్టనున్నారు. భజన్‌లాల్ శర్మతో పాటు, దియా కుమారి, ప్రేమ్ చంద్ బైర్వా కూడా కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రులుగా దియా కుమారి, ప్రేమ్ చంద్ బైర్వా నియమితులయ్యారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల తేదీలు ప్రకటించినప్పటి నుంచి ముఖ్యమంత్రి పదవిపై ఉత్కంఠ మొదలైంది. ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి బంపర్ మెజారిటీ వచ్చిన తర్వాత కూడా ఈ ఉత్కంఠ కొనసాగింది. ఎట్టకేలకు ప్రమాణ స్వీకారం తర్వాత ఈ ఉత్కంఠకు పూర్తిగా తెరపడింది.గత మంగళవారం జరిగిన శాసనసభా పక్ష సమావేశంలో భారతీయ జనతా పార్టీ భజన్‌లాల్ శర్మను ముఖ్యమంత్రిగా, దియా కుమారి, ప్రేమ్ చంద్ బైర్వాలను డిప్యూటీ సీఎంలుగా ఎన్నుకున్నారు. శుక్రవారం ప్రమాణస్వీకారంతో వారి లాంఛనాలు పూర్తయి రాష్ట్రానికి కొత్త ప్రభుత్వం వచ్చింది. ముఖ్యమంత్రి అయిన భజనలాల్ శర్మ సంగనేరు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దియా కుమారి డిప్యూటీ సీఎం కాగా, ప్రేమ్ చంద్ బైర్వా దూదూ ఎమ్మెల్యేగా గెలుపొందారు.ఈసారి, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ముఖ్యమంత్రి పేరు లేకుండానే బరిలోకి దిగింది. బీజేపీ కేంద్ర నాయకత్వం, ప్రధాని నరేంద్ర మోదీ ధీమాతో ఎన్నికల్లో పోటీ చేసింది. బీజేపీ ఎన్నికల్లో బంపర్ విజయం సాధించింది. 199 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ 115 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ కేవలం 69 స్థానాలకే పరిమితమైంది. అప్పటి నుంచి రాష్ట్రంలోని ప్రముఖుల నుంచి ఒకరిని ముఖ్యమంత్రిగా బీజేపీ నియమిస్తుందని ఊహాగానాలు వినిపించాయి. అయితే, అనుహ్యంగా కొత్త వ్యక్తికి ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టింది బీజేపీ అధిష్టానం. కాగా రాజస్థాన్‌లో 33 సంవత్సరాల తరువాత, బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని ముఖ్యమంత్రిగా ఎన్నుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, వసుంధర రాజే, కేంద్ర మంత్రులు, రాజ్‌నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్, పలువురు బీజేపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు. అయితే ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రాజస్థాన్ రాజకీయాల్లో విరోధులుగా భావించే కాంగ్రెస్ నేత అశోక్ గెహ్లాట్, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌లు పక్కపక్కనే కూర్చోవడం విశేషం.

# కారు ప్రమాదంలో ఎమ్మెల్సీ దుర్మరణం

**ఏలూరు :** ఆంధ్రప్రదేశ్ లోని ఉండి సమీపంలో జరిగిన రోడ్ ప్రమాదంలో పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ దుర్మరణం పాలయ్యారు. ప.గో జిల్లా ఉండి వద్ద ఓ కారును మరో కారు ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. షేక్ సాబ్జీ ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా యూటీఎఫ్ తరపున 2021లో విజయం సాధించారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉన్న షేక్ సాబ్జి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం విస్తృతంగా శ్రమించారు. ఏలూరులో అంగన్ వాడీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి భీమవారం వెళ్తుండగా .. ఈ కారు ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. ప్రమాదం జరిగిన తర్వాత తీవ్ర గాయాల పాలైన ఆయనను ఆస్పత్రికి తరలించేలోపే చనిపోయారు.ఎమ్మెల్సీ ప్రయాణిస్తున్న కారుకు ఎదురుగా వస్తున్న కారు అదుపుతప్పి వీరు కారు ను ఢీకొనడంతో ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. ఘటన స్థలంలో ఎమ్మెల్సీ మృతిచెందగా సీసీకి గాయాలయ్యాయి. గన్‌మెన్‌కి కూడా గాయాలయ్యాయి భీమవరం వర్మ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆసుపత్రికి చేరుకున్నారు. ఎమ్మెల్సీ స్వగ్రామం తూగో.. జిల్లా దేవరపల్లి మండలం ధూమంతుని గూడెం గ్రామం. ఏలూరు – భీమవరం మధ్య రోడ్ భారీగా గుంతలు పడి ఉంటుంది. ఈ కారణంగా వాహనాలు అదుపు తప్పుతున్నాయని కొంత కాలంగా వాహనదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఎమ్మెల్సీ కారుకు ఎదురుగా వస్తున్న వాహనం కూడా రోడ్ గంతల కారణంగానే అదుపు తప్పినట్లగా భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు పూర్తి సమాచారం సేకరిస్తున్నారు.

ఎమ్మెల్సీ సాబ్జీ మృదు స్వభావి. ఉపాధ్యాయుల హక్కుల కోసం ఆయన పోరాడుతూనే ఉన్నారు. గురువుగా ఆయన .. ఉద్యమంలో కూడా అదే రీతిన వ్యవహరించారు. అందుకే 2021 ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన ఏకపక్షంగా గెలిచారు. పలువురు పోటీ పడినప్పటికీ రెండు రౌండ్లలోనే విజయానికి కావాల్సిన యాభై శాతం ఓట్లను సాధించారు. ఆయన మృతితో ఉపాధ్యాయ సంఘాలన్నీగ్భ్రాంతికి గురవుతున్నాయి.మంచి నాయకుడ్ని ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు కోల్పోయాయని అనుకుంటున్నాయి.

# రాచరికం నుంచి తెలంగాణకు విముక్తి

అని, మా పాలన దేశానికే ఆదర్శం కాబోతుందని అన్నారు. అమరవీరుల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని పాలన సాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన వారికి సభా వేదికగా నివాళులర్పిస్తున్నట్లు వెల్లడించారు.

### 100 రోజుల్లో 6 గ్యారెంటీలు

ప్రజా సంక్షేమం కోసమే 6 గ్యారెంటీలను ప్రకటించామని, తొలి అడుగులోనే సంక్షేమానికి ఈ ప్రభుత్వం నాంది పలికిందని గవర్నర్ కొనియాడారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టేందుకు సర్కారు కట్టుబడి ఉందని, ప్రతి ఆడబిడ్డను మహాలక్ష్మి చేయాలనేదే మా ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. 'బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే 2 గ్యారెంటీలు అమలు చేశాం. వచ్చే వంద రోజుల్లో 6 గ్యారెంటీల అమలుకు కార్యాచరణ రూపొందిస్తాం. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.' అని గవర్నర్ వివరించారు.

### రుణమాఫీపై కీలక ప్రకటన

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని గవర్నర్ తమిళిసై అసెంబ్లీలో ప్రకటించారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇచ్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. 'ధరణి' పోర్టల్ స్థానంలో అత్యంత పారదర్శకమైన భూమాత పోర్టల్ తీసుకొస్తామని స్పష్టం చేశారు. ప్రతి పంటకు మద్దతు ధర ఇస్తామని, అసైన్డ్, పోడు భూములకు త్వరలోనే పట్టాల పంపిణీ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల్లో అవినీతిపై విచారణ జరిపించనున్నట్లు వెల్లడించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా, రాజీవ్ ఆరోగ్య శ్రీని తీర్చిదిద్దామని, ఆరోగ్య శ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచినట్లు వివరించారు. రాష్ట్రంలో కొత్త ఇల్లు నిర్మించుకునే పేదలకు రూ.5 లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు ఆర్థిక సాయం అందించనున్నట్లు గవర్నర్ అసెంబ్లీలో ప్రకటించారు. అలాగే, అమరవీరుల కుటుంబాలకు 250 గజాల ఇంటి స్థలం, గౌరవ భృతి అందిస్తామని స్పష్టం చేశారు. ఉద్యోగాల భర్తీపైనా కీలక ప్రకటన చేశారు.

### 6 నెలల్లో మెగా డీఎస్సీ

వచ్చే 6 నెలల్లో మెగా డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేస్తామని గవర్నర్ తన ప్రసంగంలో తెలిపారు. గత ప్రభుత్వంలో నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకున్న టీఎస్పీఎస్సీ వ్యవస్థ ప్రక్షాళనకు ఇప్పటికే కార్యచరణ ప్రారంభించామన్నారు. ఏడాది లోపు రెండు లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీకి చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు. వాళా తీసిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గాడి పెడుతూనే సంక్షేమ పథకాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో ఎక్కడ దుబారా జరిగిందో కనిపెట్టే పనిలో యంత్రాంగం ఉందని వివరించారు. ప్రజలపై భారం మోపకుండానే సంక్షేమ పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం మాటల కంటే చేతల్లో ఎక్కువ చూపిస్తుందని భవిష్యత్‌లో ఆ మార్పు ప్రజలే గమనిస్తారని కూడా గవర్నర్ స్పష్టం చేశారు.

# నాకోసం వాహనదారులను ఇబ్బంది పెట్టొద్దు

కూడా సాధారణ ట్రాఫిక్‌లోనే ప్రయాణం చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం పోలీసు అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తన కోసం ట్రాఫిక్‌ని ఆపొద్దని, వాహనదారును ఇబ్బంది పెట్టొద్దని పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్‌కి ఎలాంటి ఇబ్బంది లేకుండా తన కాన్వాయ్ తీసుకెళ్లాలని ఆదేశించారు. సాధారణ ట్రాఫిక్‌లోని తన కాన్వాయ్‌ని అనుమతించాలని రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తన కాన్వాయ్ వెళ్తున్న సమయంలో సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సిఎం కాన్వాయ్‌లోని 15 వాహనాలను 9 వాహనాలకు తగ్గించామని, తానూ ప్రయాణించే మార్గంలో ట్రాఫిక్ జామ్‌లు లేకుండా ట్రాఫిక్‌ను నిలిపివేయకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి విస్తృత స్థాయిలో పర్యటనలను చేయాల్సి ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో తానూ ప్రయాణించే మార్గంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏవిధమైన చర్యలు తీసుకోవాలో సూచించాలని పోలీస్ అధికారులను సీఎం కోరారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఇంట్లో కూర్చోవడం తనకు సాధ్యం కాదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన సొంత నివాసంలోనే ఉంటుండగా అక్కడి నుంచి సెక్రటెరియట్‌కు గానీ, అసెంబ్లీకి గానీ, ప్రజా భవన్‌కు గానీ వెళ్లాలంటే ప్రధాన కూడళ్లను దాటి వెళ్లాల్సి వస్తోంది. సెక్రటేరియట్‌కు వెళ్లాలంటే జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, నాగార్జున సర్కిల్, పంజాగుట్ట, ఖైరతాబాద్ లాంటి కూడళ్లను దాటాల్సి వస్తోంది. అయితే ఈ కూడళ్లన్ని రోజుంగా రద్దీగా ఉండేవే కావటం గమనార్హం. ఈ క్రమంలో తాను వెళ్లి వస్తున్న సమయంలో ట్రాఫిక్ ఆపేయటం వల్ల సాధారణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని భావించి సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం ఆయను మరో మెట్టు ఎక్కించి ప్రజా ముఖ్యమంత్రిగా పేరు తెచ్చేదే కానీ ప్రాక్టికల్‌గా ఎంత వరకు సాధ్యమవుతుందన్నది చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్‌లో నిత్యం రద్దీగా ఉండే రోడ్లలో సీఎం కాన్వాయ్ సాధారణ వాహనాలతో కలిపి వెళ్లాలంటే అది ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసులకు పెద్ద టాస్కే. అటు సీఎం తొందరగా వెళ్లాలి అటు సాధారణ ప్రజలను ఆపొద్దు అంటే పోలీసులకు కత్తి మీద సామే. చూడాలి మరి.. రేవంత్ తీసుకున్న ఈ నిర్ణయం ఎలా అమలవుతుందో.

# 3 నెలల్లో జగన్ అడ్రస్ ఉండదు

చంద్రబాబు చెప్పారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలు టీడీపీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆలోచనలో మార్పు రావాలన్నారు. జనవరి నుంచి సైకిల్ స్పీడ్ పెరుగుతుందని చెప్పారు. వైసీపీ చిల్లు పడిన నావ అని ఎద్దేవా చేశారు. ఆ పడవ నుంచి దూకి పారిపోయిన వాళ్ళు ప్రాణాలు దక్కించుకుంటారు.. లేని వారు చరిత్రలో కలిసిపోతారని చెప్పారు. మరో మూడు నెలల తర్వాత జగన్ అడ్రస్ ఉండదని అని స్పష్టం చేశారు. జగన్ కనీసం తన అపాయింట్‌మెంట్ అమ్మకు కూడా ఇవ్వడని, అటువంటి వ్యక్తిని ఎన్నుకున్నందుకు ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారని తెలిపారు. "రాష్ట్రంలో ఆరాచక సైన్యాన్ని జగన్ ఏర్పాటు చేసుకున్నారు. సామాన్యంగా ఇంట్లో పని వాళ్ళను కూడా మార్చం కానీ జగన్ మాత్రం ఎమ్మెల్యేలను ఇష్టం వచ్చినట్లు మార్చుతున్నారు. ఎమ్మెల్యేల చేత తప్పుడు పనులు చేయించాడు ఇప్పుడు పక్కన పెట్టాడు. చిల్లర పదవులు బలహీన వర్గాలకు ఇచ్చి దానినే సామాజిక న్యాయం అని జగన్ కలరింగ్ ఇవ్వడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. తన ఎంపీలను గుమాస్తాలకంటే హీనంగా జగన్ చూస్తున్నారు. అత్మాభిమానంతో ప్రవర్తిస్తే తప్పుడు కేసులు పెట్టి పోలీసులతో దాడులు చేయిస్తున్నారు. ఆందుకు ఉదాహరణే ఎంపీ రఘు రామకృష్ణంరాజు"

### టీడీపీ, జనసేన ప్రభుత్వం చారితాత్మక అవసరం

వచ్చే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ధగా పడ్డ రాష్ట్రాన్ని కాపాడటం కోసం టీడీపీ జనసేన కలిసి వస్తున్నాయి. ప్రజలు వివేకంతో ఆలోచించాలి. రాష్ట్ర విభజన తర్వాత నేను చేపట్టిన అభివృద్ధి పనులు కొనసాగిస్తే తెలంగాణతో సమానంగా రాష్ట్రం అభివృద్ధి చెందేది. 25 మంది ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ ఇప్పుడు కేసులు కారణంగా మీన మేషాలు లెక్కిస్తున్నాడు. కేంద్రం మెడలు వంచి మరీ హోదా తెస్తానని చెప్పి తన మెడలనే కేంద్రం వద్ద దించుకొన్నాడు. టీడీపీ ప్రభుత్వం ఉంటే 2020 లోనే పోలవరం పూర్తి అయ్యేది. 2019 లో టీడీపీ అధికారంలోకి వచ్చినట్లేతే 2020లోనే పోలవరం పూర్తిచేసి సాగుకు నీరందించే వాళ్లం" అని చంద్రబాబు తెలిపారు.

### టీడీపీలోకి వైసీపీ ఎమ్మెల్యేలు

వైఎస్ఆర్ సీపీ తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి టీడీపీలో చేరారు. ఇద్దరు ఎమ్మెల్యేల దంపతులు శుక్రవారం (డిసెంబర్ 15) చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యేల అనుచరులు కూడా భారీ సంఖ్యలో టీడీపీలో చేరారు. చంద్రబాబు చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకున్నారు. వీరితోపాటు మాజీ ఎమ్మెల్సీ, చేనేత సంఘ నాయకుడు బూదాటి రాధా కృష్ణయ్యతో పాటు 6 నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో వచ్చిన వైఎస్ఆర్ సీపీ కింది స్థాయి లీడర్లు టీడీపీలో చేరారు. నేతల చేరికలతో టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ సందడిగా మారింది.

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

మరోవైపు జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. జనవరి 1 నుంచి ఈ పథకం అమలు చేయనన్నారు. అలాగే జనవరి లో అమలు చేసే ఇతర పథకాలు వైఎస్సార్ ఆసరా,వైఎస్సార్ చేయూతకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. అటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సామాజిక పెన్షన్ లను ప్రస్తుతం ఉన్న రూ.2750 నుంచి రూ.3000కు పెంచేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే కాబోయే రాజధాని విశాఖలో లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టు డీపీఆర్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ప్రకారం విశాఖ లో నాలుగు కారిడార్ లలో మెట్రో నిర్మాణానికి కేబినెట్ ఆమోదించింది. మరోవైపు కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల మంజూరులో సంస్కరణలకు కూడా మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి మంత్రివర్గ సమావేశం సంతాపం తెలిపింది. ఆయన మృతికి సంతాపంగా కేబినెట్ రెండు నిమిషాలు మౌనం పాటించింది.

# రిమ్స్ రగడ

సింగ్‌ను తొలగించిన తరువాత విచారణ చేపట్టాలని జూడాలు డిమాండ్ చేస్తున్నారు. రెండో రోజు కూడా విధులకు వైద్య విద్యార్థులు దూరంగా ఉన్నారు. అత్యవసర సేవలు తప్ప మిగతా సేవలకు దూరంగా ఉండనున్నట్టు జూనియర్ డాక్టర్లు తెలిపారు. ఈక్రమంలో కళాశాల ముందు జూనియర్ డాక్టర్లు డైరెక్టర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. దీంతో రిమ్స్ మెడికోల ఆందోళన ఉద్ధృతంగా మారింది. ఇప్పటికే కాలేజీని పెద్ద ఎత్తున పోలీసులు చుట్టుముట్టారు. విద్యార్థులను శాంతింపజేసేందుకు పోలీసులు కష్టపడ్డారు. ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆస్పత్రిలోకి చొరబడిన కొందరు దుండగులు వైద్య విద్యార్థులపై దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. అయితే దుండగుల్లో కొందరు రౌడీ షీటర్లు ఉన్నట్లు సమాచారం. దాడి అనంతరం వైద్య విద్యార్థులకు, దుండగులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. ఇప్పటికే విద్యార్థులపై దాడి చేసిన వారిలో ఐదుగురిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. డైరెక్టర్ పైనా పోలీసులు కేసు నమోదు చేశారు. రౌడీ షీటర్‌లతో రిమ్స్ హాస్టల్స్ ఆవరణలోకి వెళ్లి దాడి చేయించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రాంతి కుమార్‌పై కూడా ఉన్నతాధికారులు వేటు వేశారు.

## ఢిల్లీలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో ఓబిసీ నేతల చర్చలు

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమిస్తున్న వారిపై 1996 నుంచి 2023 వరకు అనేక కేసులు నమోదయ్యాయని వాటిని ఉపసంహరించుకోవాలని కోరారు. 13 అంశాలపై భారతీయ ఓబీసీ సమాఖ్య సభ్యులతో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సుధీర్ఘంగా చర్చించిన తర్వాత తెలంగాణ ప్రభుత్వానికి ఈ విషయాలకు సంబంధించిన ముఖ్య విషయాలను లిఖితపూర్వకంగా పంపారు.

### ఏఐసీసీ ఓబిసీ చైర్మన్ తో కూడా..

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, ఓబిసీ విభాగ చైర్మన్, హర్యానా రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ తో భారతీయ ఓబీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షులు కే.కోటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి అనంచిన్ని వెంకటేశ్వరావు, దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ పాశం యాదగిరి, ఉభయ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ శివ నారాయణ, తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ యు.వి.సురేష్ యాదవ్ లతో హర్యానా ఏఐసిసి కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. భారతీయ ఓబీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షులు కె.కోటేశ్వర్ రావు పలు విషయాలను ఈ సమావేశంలో కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ దృష్టికి తెచ్చారు.

# హెచ్ఎండీఏ జేసీగా ఆమ్రపాలి బాధ్యతలు

నియమించడం గమనార్హం. 2019 నుంచి హెచ్ఎండీఏకు కమిషనర్‌గా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్ కొనసాగుతున్నారు. వేలం ద్వారా రూ. వందల కోట్ల విలువైన భూముల అమ్మకాలు, ఔటర్ రింగ్ రోడ్ లీజు ఇతర ప్రాజెక్టులు ఆయన హయంలోనే జరిగాయి. హైదరాబాద్ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నట్లు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ టౌన్ షిప్ లు, శంషాబాద్ వరకు మెట్రో రైలు నిర్మాణం ఇతరత్రా ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించింది. దీంతో మహా నగరాభివృద్ధిలో ప్రణాళికల రూపకల్పనలో కీలకమైన హెచ్ఎండీఏ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు కసరత్తులు ప్రారంభించింది. ఈ క్రమంలోనే పూర్తిస్థాయి కమిషనర్‌ను పోస్టులో కొనసాగిస్తూనే కొత్తగా జాయింట్ కమిషనర్ పోస్టులో అదనంగా మరో ఐఏఎస్ అధికారి ఆమ్రపాలిని నియమించినట్లు తెలుస్తోంది. ఆమె పాత్ర హెచ్ఎండీఏలో కీలకం కానుందని తెలుస్తోంది. అయితే, అరవింద్ కుమార్ ను కమిషనర్ గా కొనసాగిస్తారా? లేక కొత్త కమిషనర్‌ను నియమిస్తారా? వేచి చూడాలి.

## 'మార్గదర్శి' కేసుల విచారణపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

ట్రాన్స్ ఫర్ పిటిషన్ పై నేడు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. మార్గదర్శి తరఫున ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. కొన్ని కేసులు తెలంగాణ హైకోర్టులో పెండింగ్ లో ఉండగానే, మరి కొన్ని కేసులు నమోదు చేసి ఏపీ హైకోర్టులో విచారణ జరుపుతున్నారని లూథ్రా సుప్రీం ధర్మాసనానికి వివరించారు. కాజ్ ఆఫ్ యాక్షన్ ఎక్కడ జరిగిందన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని కేసులు తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగేలా చూడాలని విన్నవించారు. లూథ్రా వాదనలతో జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా బెంచ్ ఏకీభవించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 2 లోపు కౌంటరు దాఖలు చేయాలంటూ ఏపీ సర్కారును, సీఐడీని ఆదేశించింది.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ

పాల్గొంటారని కిషన్ రెడ్డి తెలిపారు. ఇతర పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్న పాల్గొనకపోయినా బీజేపీ శ్రేణులు మాత్రం పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీజేపీ నుంచి గెలిచిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేస్తారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికలపైన ఉమ్మడి పది జిల్లాల వారిగా సమీక్ష ఉంటుందన్నారు. రాష్ట్ర స్థాయి నేత ఈ సమీక్షలో పాల్గొంటారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పార్టీ నేతలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. విశ్రాంతి తీసుకోవడానికి సమయం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కలిసి పోటీ చేస్తాయని వస్తున వార్తలను కిషన్ రెడ్డి ఖండించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంతనో బీఆర్ఎస్ కూడా తమకు అంతే అని స్పష్టం చేసిన ఆయన ఒంటరిగానే పోటీ చేసి సత్తా చాటుతమాని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# దిలావర్ పూర్ రైతుల రాస్తారోకో

**నిర్మల్** నిర్మల్ – భైంసా రహదారిపై దిలావర్ పూర్ గ్రామానికి చెందిన రైతులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మిస్తే రైతుల పంటలు దెబ్బతింటాయని, ఫ్యాక్టరీ నిర్మాణం ఆలోచన విరమించుకోవాలని కోరారు. రైతులకు, ప్రజలకు ఇబ్బంది కలిగించే ఇథనాల్ ప్యాక్టరీ నిర్మాణం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రైతులతో మాట్లాడారు. ఆందోళన విరమింపజేశారు.

# ఆటో డ్రైవర్ల నిరసన

**నిర్మల్** ప్రభుత్వం ఇటీవల మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆటో డ్రైవర్లు ఆవేద వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడానికి నిరసిస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆటో డ్రైవర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే ఆటో డ్రైవర్ లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

# కీచక టీచర్‌పై పిర్యాదు

**ఖమ్మం** ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకుడు మహిళ అధ్యాపకురాలుకు, బాలికల కు అసభ్యకరమైన సందేశాలు పంపుతూన్నరని పోలీసులకు ఫిర్యాదు చేశారు.మహిళల శరీర అవయవాలను వర్ణిస్తూ సందేశాలు పంపడంపై మహిళ అధ్యాపకురాలు అభ్యంతరం వ్యక్తం చేశారు.రాత్రి పోలీస్ స్టేషన్ లో అద్యపకురాలు ఫిర్యాదు చేశారు. మోటివేషన్ క్లాస్ ల పేరుతో అశ్లీల సాహిత్యాన్ని ప్రచారం చేస్తున్నరని అధ్యాపకులు విద్యార్థులు ఆరోపిస్తున్నారు.మొత్తం ప్రభుత్వ కళాశాలలో 1,058 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి 23 మంది మహిళా అధ్యాపకులు,17 మంది పురుష అధ్యాపకులు ఉన్నారు.ఈ సందేశలపై పలుసార్లు ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు.ఈవిషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, విచారణ జరిపి శాఖా పరమైన చర్య తీసుకుంటామాని ప్రిన్సిపల్ అన్నారు.కానీ సహా అధ్యాపకుడు తీరుతో విసుగు చెందిన మహిళ అధ్యాపకురాలు పోలీసులను ఆశ్రయించారు . మహిళలు, విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన అధ్యాపకుడిన సస్పెండ్ చేయాలని మహిళా సంఘాలు,విద్యార్థి సంఘాల డిమాండ్ చేస్తున్నారు.

# 3వేలకు పెన్షన్

**విజయవాడ** ఏపీ ప్రభుత్వం పించన్ దారులకు గుడ్ న్యూస్ చెప్పింది. 2024, జనవరి నుంచి సామాజిక పెన్షన్లు రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సీఎం జగన్ అధ్యక్షతన శుక్రవారం కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మొత్తం 45 అంశాలపై మంత్రివర్గం చర్చించింది. ఆరోగ్య శ్రీలో చికిత్స పరిమితి రూ.25 లక్షల పెంపునకు ఆమోదం తెలిపింది. జనవరిలో వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాల అమలు చేయనున్నట్లు పేర్కొంది. 'మిగ్ జాం' తుపాను నష్ట పరిహారం అందించేందుకు ఆమోదం తెలిపింది. కేబినెట్ కీలక నిర్ణయాలు విశాఖ లైట్ మెట్రో ప్రాజెక్ట్ ఆఖఖీకు కేబినెట్ ఆమోదం, అలాగే విశాఖలోని 4 కారిడార్లలో మెట్రో నిర్మాణానికి ఆమోదం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతకు మంత్రివర్గం ఆమోదం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల మంజూరులో సంస్కరణలకు ఆమోదం 11 వైద్య కళాశాలల్లో నెఫ్రాలజీ, న్యూరాలజీ విభాగాల ఏర్పాటుకు ఆమోదం, అలాగే ఈ విభాగాల్లో 287 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ శ్రీకాకుళం, కాకినాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, అనంతపురం వైద్య కళాశాలల్లో అంకాలజీ విభాగం ఏర్పాటుకు నిర్ణయిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది.

# నర్సీపట్నంలో కేంద్ర ఎన్నికల ప్రతినిధులు

**నర్సీపట్నం** నర్సీపట్నం నియోజకవర్గంలోని ఓట్ల నమోదుపై ప్రత్యేక పరిశీలనకు నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయానికి ఢిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల ప్రతినిధులు చేరుకున్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ ఆనంద్, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా అండర్ సెక్రెటరీ ఎన్.హేచ్ లవకుష్ యాదవ్ లు అక్కడికి వచ్చారు. రానున్న సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలన నిమిత్తం శుక్రవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నం కేంద్ర ఎన్నికల కమిషన్ ఉన్నతాధికార బృందం వచ్చింది. జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్, నర్సీపట్నం ఆర్డీఓలతో పాటు,బీయల్ఓ లతో ఎలక్షన్ కమిషన్ ముఖ్య కార్యదర్శి అరవింద్ ఆనంద్,అండర్ సెక్రటరీ లవ్ కుశ్ యాదవ్ అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి సమీక్ష చేసారు.

# కాలిబాట మార్గం గుండా తిరుమలకు చేరుకున్న నటి దీపికా పదుకుణే



**తిరుమల :** తిరుమల శ్రీవారి దర్శనార్థం ప్రముఖ బాలీవుడ్ నటి దీపికా పదుకుణే తిరుమలకు చేరుకున్నారు.. గురువారం రాత్రి అలిపిరి కాలిబాట మార్గం గుండా గోవింద నామ స్మరణ చేస్తూ సామాన్య భక్తులతో కలిసి ముడున్నర గంట పాటు నడుచుకుంటూ బాలీవుడ్ నటి దీపికా పదుకుణే తిరుమలకు చేరుకున్నారు. నడక మార్గంలో నడుచుకుంటూ వస్తున్న దీపికా పదుకుణేతో భక్తులు సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపించారు.. అనంతరం తిరుమలలోని రాధేయం అతిధి గృహం చేరుకున్న దీపికా పదుకుణే, ఇవాళ రాత్రి తిరుమలలో బస చేసి, శుక్రవారం ఉదయం స్వామి వారి సుప్రభాత సేవలో, విఐపి విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకున్నారు..

# ఋషికొండకు చేరుకున్న కేంద్ర బృందం

**విశాఖ :** ఋషికొండకు కేంద్ర పర్యవరణ అటవీశాఖ మంత్రిత్వ శాఖ కమిటీ చేరుకుంది. ఋషికొండ పై నిర్మాణాలను కేంద్ర పర్యవరణ అటవీశాఖ మంత్రిత్వ శాఖ కమిటీ పరిశీలించింది. మూడు రోజులు పాటు విశాఖలోనే ఉండి నిర్మాణాలను పరిశీలించనుంది.

# గుంటూరులో అనసూయ సందడి

**గుంటూరు** గుంటూరులో సినీనటి అనసూయ సందడి చేశారు. ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆమెను చూసేందుకు అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ క్రమంలో ఆమె డ్యాన్స్ చేస్తూఅభిమానుల్ని ఉత్తేజపరిచారు.వైవిధ్యభరితమైన కొత్త డిజైన్లతో సంప్రదాయం, ఆధునికత కలబోసిన షాపింగ్ మాల్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## రెండో సారి మందు తాగి పట్టుబడ్డ వాహన దారుడు

**– రెండు రోజుల జైలు శిక్ష – విధించిన న్యాయమూర్తి**

**జగిత్యాల :** మద్యం సేవించి వాహనంతో రెండో సారి పట్టుబడ్డ వ్యక్తిని స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గంప కరుణాకర్ నిందితుడికి రెండు రోజుల జైలు శిక్ష విధించిన సంఘటన శుక్రవారం జగిత్యాలలోచోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఈ నెల 4 న జగిత్యాల లో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించిన కుడిసెల తిరుపతి పట్టుబడ్డారు. గతంలో నిర్వహించినతనిఖీల్లో మద్యం సేవించిన తిరుపతి పట్టుబడగ కౌన్సిలింగ్ ఇచ్చి వదిలిపెట్టినట్లు ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం పేర్కొన్నారు. రెండోసారి పట్టుబడ్డ తిరుపతిని జగిత్యాల స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్న్యాయమూర్తి గంప కరుణాకర్ ముందు హాజరుపరుచగా రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం మాట్లాడుతూ తొలిసారి తాగి పట్టుబడ్డవారికి కాన్సిలింగ్ ఇచ్చి వదిలిపెట్టినట్లు పేర్కొన్నారు. రెండవసారి మందుతాగి పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం తోపాటు జైలు శిక్ష విధించ బడుతుందని ఎస్సై పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడి కోర్టుకు రాకుండా తప్పించుకుని తిరుగుతున్న వారందరినీ త్వరలో పట్టుకొని కోర్టులో హాజరుపరుస్తామని ట్రాఫిక్ ఎస్సై పేర్కొన్నారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల ధర్నా



**జగిత్యాల** తపాలా శాఖలోని గ్రామీణ డాక్ సేవక్ ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా నాల్గవ రోజు శుక్రవారం జగిత్యాల హెడ్ పోస్ట్ ఆఫీస్ ముందు వివిధ గ్రామాల ఉద్యోగులుధర్నా నిర్వహించారు. 7వ వేతన సవరణ సంఘం ఇచ్చిన నివేదికలో ఉన్న డిమాండ్ లు అన్ని అమలు చేయాలని కోరారు. ఉద్యోగులకు 8గంటల పని భారం కల్పించి సివిల్ స్టేట్స్ హోదా కల్పించాలనిడిమాండ్ చేశారు. 12,24,36 సర్వీస్ ఉన్న ఉద్యోగులకు ఇంక్రిమెంట్. ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమలేశ్ చంద్ర కమిటీ సూచించిన అంశాలు అన్ని యదా విదిగా అమలు చేయాలని కోరారు.కమిటీ నివేదిక ఇచ్చి 7 సంవత్సరాలు గడిచినప్పటికి అమలుకు నోచుకోలేదని అన్నారు. దేశ వ్యాప్తంగా నిరవదిక సమ్మెను ఇంకా ఉధృతం చేస్తామని, న్యాయమైన డిమాండ్లు సాధించేవరకు సమ్మెవిరమంచ బోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు కాలగిరి శ్రీనివాసరెడ్డి, రమపతిరావు, చెంగలి గంగాధర్, రాజేందర్, జ్ఞానేశ్వర్, చాంద్, లక్ష్మారెడ్డి, లక్ష్మణ్, రాజశేఖర్, గణేష్,రాజేశం, కొండయ్య, మాణిక్యం, ప్రసాద్, జహురుద్దీన్, రౌత్ నరసయ్య, బొజ్జ నరసయ్య, ధర్మపురి రమేష్, చిక్రమ్ భీమ్ రావు 100 మందికి పైగా గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో చిరు వ్యాపారుల ఆందోళన

**జగిత్యాల** పట్టణంలో పాత బస్టాండ్ సమీపంలో ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలను మున్సిపల్ సిబ్బంది శుక్రవారం తొలగించారు.దీంతో చిరు వ్యాపారులు ఆందోళనకుదిగారు.గత కొన్నెళ్లుగా దుకాణాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నామని, తమ దుకాణాలు తొలగించటంతో ఉపాధిలేకుండా పోయిందని చిరు వ్యాపారం చేసుకునేమహిళలుఆవేదన వ్యక్తం చేశారు.ట్రాఫిక్నిబంధనల పేరిట దుకాణాలు తొలగించడం అన్యాయమని పేర్కొంటూ , మాకు ఉపాధి అవకాశాలు కల్పించాలని జగిత్యాల మున్సిపల్ అధికారులను మహిళలు కోరుతున్నారు.


# తెలుగులో హిట్టు కొడుతున్నా

## పరభాషల్లో పట్టు సాధించని నాని




నేచురల్ స్టార్ నాని ఈ మధ్యకాలంలో సినిమా సినిమాకి వ్యత్యాసం చూపిస్తూ కొత్త కథలతో వరుస సక్సెస్ లు అందుకుంటున్నాడు. అతని కెరియర్ పరంగా చూసుకున్న ఫెయిల్యూర్స్ చాలా తక్కువ ఉంటాయి. దీనికి కారణం ఎక్కువగా యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యే కథలని ఎంపిక చేసుకోవడమే. రీసెంట్ గా హాయ్ నాన్న సినిమాతో మరో హిట్ ని నాని తన ఖాతాలో వేసుకున్నాడు. నాని శ్యామ్ సింగరాయ్, అంటే సుందరానికి, దసరా, హాయ్ నాన్న సినిమాలు తెలుగుతో పాటు ఇతర భాషలలో కూడా రిలీజ్ అవుతున్నాయి. అయితే తెలుగులో సక్సెస్ అందుకొని ప్రేక్షకులని మెప్పిస్తొన్న ఈ సినిమాలు ఇతర భాషలలో మాత్రం ఆశించిన స్థాయిలో రీచ్ కావడం లేదు. ప్రమోషన్స్ గట్టిగానే చేస్తోన్న ప్రేక్షకులని థియేటర్స్ వరకు రప్పించుకోలేకపోతున్నాడు. దీనికి భిన్నంగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ మాత్రం తన ఫ్లాప్ సినిమాలతో కూడా ఇతర భాషలలోకి బాగా రీచ్ అయ్యాడు. ఒకప్పుడు నాని హీరోగా చేసిన ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాలో విజయ్ దేవరకొండ ఫ్రెండ్ పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఇక విజయ్ గీతాగోవిందం సినిమా తెలుగుతో పాటు తమిళంలో కూడా మంచి హిట్ అయ్యింది. డియర్ కామ్రేడ్ తెలుగు, తమిళ్ భాషలలో రిలీజ్ చేశారు. పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. లైగర్ సినిమాతో పాన్ ఇండియా లెవల్ లో ట్రై చేశాడు. ఈ సినిమా ప్రమోషన్స్ టైం లోనే విజయ్ కి నార్త్ ఆడియన్స్ నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. దానికి తగ్గట్లుగానే మూవీకి కూడా సాలిడ్ ఓపెనింగ్స్ వచ్చాయి. అయితే కథ సరిగా లేకపోవడం వలన సక్సెస్ రాలేదు. ఖుషి మూవీ కూడా తెలుగుతో పాటు మరో నాలుగు భాషలలో రిలీజ్ అయ్యింది. తమిళంలో ఈ సినిమా సూపర్ హిట్ అయ్యింది. మిగిలిన భాషలలో అంత ప్రభావం చూపించలేదు. ఫ్లాప్ అయిన కూడా ఈ సినిమా మంచి వసూళ్లు రాబట్టింది. దీనిని బట్టి నానితో పోల్చుకుంటే విజయ్ దేవరకొండకి ఇతర భాషలలో కూడా మంచి మార్కెట్ ఉంది.

సరైన హిట్ పడితే కలెక్షన్స్ లో ఆ పభావం కనిపించే అవకాశం ఉండేది.




## బబుల్‌గమ్ ట్రైలర్ లాంఛ్


పాపులర్ యాంకర్ సుమ కనకాల కుమారుడు రోషన్ కనకాల హీరోగా ఎంట్రీ ఇస్తున్న చిత్రం బబుల్‌గమ్ . రవికాంత్ పేరెపు దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రంలో మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన బబుల్‌గమ్ ఫ్రీ లుక్ పోస్టర్, సాంగ్స్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం బబుల్‌గమ్ ట్రైలర్‌ను లాంఛ్ చేశారు. నా డెస్టినీలో ఏం రాసిపెట్టిందో నాకు తెల్వదు. కానీ నచ్చినట్టు మార్చుకుంటా.. కావాల్సింది లాక్కొని తెచ్చుకుంటా.. అంటూ హీరో చెప్పే డైలాగ్స్ షురూ అయింది ట్రైలర్. ఎవడు పడితే వాడు చేతులేశాడనుకో.. చేతులు నరికేస్తానంటున్నాడు రోషన్. హీరోహీరోయిన్ల డిఫరెంట్ లవ్ ట్రాక్‌తో సాగుతున్న ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ప్రేమ బబుల్ గమ్ లాంటిది.. మొదట్ల తీయగుంటది.. తర్వాత అంటుకుంటది.. షూస్ కింద, థియేటర్లల్ల సీట్ల కింద అంత ఈజీ కాదురరేయ్ పండవెట్టేస్తది.. అంటూ సాగే డైలాగ్స్‌తో సాగుతున్న బబుల్ గమ్ టీజర్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. బబుల్‌గమ్‌లో ఫ్రీ లుక్ పోస్టర్‌లో హీరోహీరోయిన్లు సూపర్ రొమాంటిక్ మూడ్‌లో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తుండగా.. సురేశ్ రగుతు సినిమాటోగ్రాఫర్. క్షణం, కృష్ణ అండ్ హిజ్ లీల సినిమాల తర్వాత రవికాంత్ పేరెపు దర్శకత్వంలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు బాగానే ఉన్నాయి. ఈ చిత్రం డిసెంబర్ 29న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ-మహేశ్వరి మూవీస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

# నా 21 ఏళ్ల కెరీర్‌లో బెస్ట్ డైరెక్టర్

## ప్రశాంత్ నీల్‌పై ప్రభాస్ కామెంట్స్



గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ సలార్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుండగా.. తొలిపార్ట్ డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ తేదీ పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నారు మేకర్స్.సలార్ మరో వారంలో సందడి చేయనుండటంతో ప్రభాస్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలు తెగ వైరల్ అవుతున్నాయి. కేజీఎఫ్ డైరెక్టర్ గురించి మాట్లాడుతూ..ప్రశాంత్ నీల్ నా 21 ఏండ్ల కెరీర్‌లో ఉత్తమ డైరెక్టర్ అని చెప్పుకొచ్చాడు. గత 21 ఏండ్లలో నాకు ఒక్కసారి కూడా ఇలాంటి ఆలోచన రాలేదు. కేవలం నెలలోనే మేమిద్దరం చాలా క్లోజ్ అయ్యాం. ప్రశాంత్‌నీల్‌తో భారీ కమర్షియల్ సినిమా చేస్తున్నానని చెప్పాడు ప్రభాస్.ఇటీవలే సలార్ ఫస్ట్ సింగిల్ సూరీడే లిరికల్ వీడియో సాంగ్‌ను లాంఛ్ చేశారు మేకర్స్. సూరీడే గొడుగు పట్టి.. వచ్చాడే భుజం తట్టి చిమ్మ చీకటిలో నీడలా ఉండెటోడు.. అంటూ సాగుతున్న ఈ పాట సలార్, వరద రాజ మన్నార్ స్నేహం నేపథ్యంలో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేసిన సూరీడే లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట వ్యూస్ పంట పండిస్తూ.. టాక్ ఆఫ్ ది టౌన్ నిలుస్తోంది. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. జగపతిబాబు, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# సలార్‌లో ఆసక్తి కలిగిస్తున్న జాంబీ ఫైట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం సలార్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 22న విడుదల కానుంది. మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ రూమర్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో ఒక జాంబీ ఫైట్ ఉందని తెలుస్తుంది. వందలాది జాంబీలు మూకుమ్మడిగా కలిసి దేవ మీద దాడి చేస్తే.. వాటిని ప్రభాస్ ఊచకోత కోస్తాడని.. ఈ ఒక్క సీక్వెన్స్ సలార్ సినిమాకే హైలెట్‌గా ఉంటుందని ఈ మూవీకి డబ్బింగ్ చెప్పిన టాలీవుడ్ సీనియర్ నటుడు తెలిపాడు. దీంతో అసలు ప్రశాంత్ నీల్ ఏం ప్లాన్ చేశాడో అన్న ఊహే గూస్ బంప్స్ తెప్పిస్తుంది. ఇక ఈ సీన్ వల్లే సినిమాకు ఎ సర్టిఫికేట్ వచ్చినట్లు సమాచారం. ఇక దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతుంది.

మరోవైపు ఇటీవలే సలార్ ఫస్ట్ సింగిల్ సూరీడే లిరికల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. సూరీడే గొడుగు పట్టి.. వచ్చాడే భుజం తట్టి చిమ్మ చీకటిలో నీడలా ఉండెటోడు.. అంటూ సాగుతున్న ఈ పాట సలార్, వరద రాజ మన్నార్ స్నేహం నేపథ్యంలో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేసిన సూరీడే లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట వ్యూస్ పంట పండిస్తూ.. టాక్ ఆఫ్ ది టౌన్ నిలుస్తోంది. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. జగపతిబాబు, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. జగపతిబాబు, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ఘనంగా విడుదల కాబోతున్న "సర్కారు నౌకరి" సినిమా



ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయవుతున్న సినిమా "సర్కారు నౌకరి". ఈ చిత్రంలో భావన హీరోయిన్ గా నటిస్తోంది. సర్కారు నౌకరి చిత్రాన్ని ఆర్కే టెలీ షో బ్యానర్ పై దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు నిర్మిస్తున్నారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు. "సర్కారు నౌకరి" సినిమాను న్యూఇయర్ సందర్భంగా వచ్చే జనవరి 1న థియేటర్స్ లో ఘనంగా విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు.సోషల్ డ్రామా కథతో ఆద్యంతం ఆకట్టుకునేలా "సర్కారు నౌకరి" సినిమాను రూపొందించారు దర్శకుడు గంగనమోని శేఖర్. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు గారి ఆర్కే టెలీ షో బ్యానర్ సిల్వర్ జుబ్లీ ఇయర్ సందర్భంగా ఈ సినిమా నిర్మాణం కావడం విశేషం. ఈ సినిమా రాఘవేంద్ర రావు శైలి కి భిన్నంగా గా ఉంటూనే ఇప్పటి జనరేషన్ అభిరుచులకు తగ్గట్లు ఉంటుందని అంటున్నారు మేకర్స్. "సర్కారు నౌకరి" సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన లిరికల్ సాంగ్స్ తో పాటు టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమా కూడా థియేటర్స్ లో ప్రేక్షకుల్ని ఇలాగే ఆకట్టుకుంటుందని మూవీ టీమ్ ఆశిస్తున్నారు. నటీనటులు – ఆకాష్, భావన, తనికెళ్ల భరణి, రమ్య పొందూరి, సత్య సాయి శ్రీనివాస్ తదితరులు

# గుంటూరు కారం సినిమా పాట రగడ

### రామజోగయ్యను ఆడుకున్న నెటిజన్లు



సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తోన్న సినిమా 'గుంటూరు కారం' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.సంక్రాంతి బరిలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ప్రస్తుతం మేకర్స్ ప్రమోషన్స్‌ని కూడా మొదలెట్టారు. ఊహించని విధంగా షూటింగ్ జరుపుకున్న ఈ సినిమా.. సంక్రాంతికి రావడం పక్కా అనేలా సిద్ధమవుతోంది. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి విడుదలైన సెకండ్ సింగిల్ మాత్రం.. భారీగా ట్రోలింగ్‌కు గురవుతోంది. 'గుంటూరు కారం'కు సంబంధించి మొదట విడుదలైన 'థమ్ మసాలా' సాంగ్ అందరినీ అలరించింది. అదే ఊపులో సెకండ్ సింగిల్‌కు సంబంధించి విడుదలకు ముందు చేసిన హడావుడి.. సాంగ్‌పై భారీగా అంచనాలను పెంచేసింది. తీరా.. సాంగ్ విడుదలైన తర్వాత ఫ్యాన్స్ అంతా నిరాశకు లోనవుతున్నారు. అందుకు కారణం.. విడుదలకు ముందు చేసిన హడావుడంత గొప్పగా లేకపోవడమే. థమన్ మ్యూజిక్, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం.. ఏదీ ఫ్యాన్స్‌కు నచ్చలేదు. అంతే సోషల్ మీడియా వేదికగా.. థమన్‌ని, రామ్‌జోని ఫ్యాన్స్ ట్రోలింగ్ మొదలెట్టారు. ఈ ట్రోలింగ్‌పై అసహనం వ్యక్తం చేసిన రామజోగయ్య శాస్త్రిని మరింతగా ఫ్యాన్స్ టార్గెట్ చేయడంతో చేసేది లేక.. ట్విట్టర్‌కు రామజోగయ్య బై బై చెప్పేశారు. వాస్తవానికి 'ఓ మై బేబీ' అంటూ మహేష్ బాబు, శ్రీలీల మధ్య వచ్చిన ఈ పాటలో.. సూపర్ స్టార్ గత సినిమాలకు లింక్ అయ్యేలా రామజోగయ్య సాహిత్యాన్ని అల్లారు. కానీ ట్యూన్ క్యాచీగా లేకపోవడంతో.. లిరిక్స్ కూడా పెద్దగా శ్రోతలకు ఎక్కలేదు. . అసలు ఇది పాటేనా ఏం ఊహించుకుని రాస్తున్నారు.. ఆ ఇంగ్లీష్ పదాలేంటి? హీరో ఎవరని అనుకుంటున్నారు ఇంత చెత్త పాట ఇంత వరకు వినలేదు అంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా భగ్గుమన్నారు. ఫ్యాన్స్ చేస్తున్న ట్రోలింగ్‌పై స్పందించిన రామజోగయ్య శాస్త్రి.. ప్రతివాడూ మాట్లాడే వాడే... రాయి విసిరే వాడే. అభిప్రాయం చెప్పేదానికి ఒక పద్ధతి ఉంటుంది. పాట నిడివి తప్ప నిన్నటి పాటకు ఏం తక్కువైందని.. మీకన్నా ఎక్కువ ప్రేమే మాక్కూడా.. అదే లేకపోతే, ప్రేమించకపోతే మా పని మేం గొప్పగా చెయ్యలేం... తెలుసుకుని ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడండి అంటూ ఫ్యాన్స్‌కి వార్నింగ్ ఇచ్చినట్లుగా ట్విట్టర్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు.

# బీజేపీ ఎంపీలకు వనవాసం,
# కాంగ్రెస్ ఎంపీలకు రాజయోగం

- కాంగ్రెస్ ఎంపీలు ముగ్గురు గెలిస్తే, బీజేపీ ఎంపీలు ముగ్గురు ఓడారు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపీలు అర్వింద్, బండి, బాపురావుల ఓటమి
- నిజామాబాద్ లోక్'సభ పరిధిలో కారు జోరు, కమలం బేజారు
- ఈసారి ఎంపీ ఎన్నికల్లో జోరు కనబర్చనున్న అధికార కాంగ్రెస్

(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)








### బీఆర్ఎస్ హవాతో తప్పని ఓటమి ..

కరీంనగర్ నుంచి ఎంపీ బండి సంజయ్, బీఆర్ఎస్ గంగుల కమలాకర్ చేతిలో ఓటమి పాలయ్యారు. కోరుట్లలో ఎంపీ అర్వింద్ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ మీద, బోథ్ నుంచి ఎంపీ సోయం బాపూరావు బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ చేతిలో పరాజయం పాలయ్యారు. వీళ్ళ మాటల్లో ఉన్న పస కు ప్రజల నుండి ఓట్లు రాబట్టుకోలేక పూర్తిగా విఫలం చెందారు.

### ఓడిన బీజేపీ ఎంపీలు ..

1. నిజామాబాద్ ఎంపీ – ధర్మపురి అర్వింద్ – కోరుట్ల ఓటమి
2. కరీంనగర్ ఎంపీ – బండి సంజయ్ – కరీంనగర్ ఓటమి
3. ఆదిలాబాద్ ఎంపీ – సోయం బాపూరావు – బోథ్ ఓటమి

ఈ ముగ్గురు కూడా బీఆర్ఎస్ అభ్యర్థుల చేతిలోనే ఓటమి పాలవడం గమనార్హం.

### గెలిచిన కాంగ్రెస్ ఎంపీలు ..

ఇక ఇదే ఎన్నికల్లో కాంగ్రెస్ బరిలో నిలిచిన ముగ్గురు ఎంపీలు కోమటిరెడ్డి వెంకట్'రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి గెలుపొందారు. దీంతో ఒకరు ముఖ్యమంత్రిగా, మరో ఇద్దరు మంత్రులుగా ప్రభుత్వంలో కొనసాగుతున్నారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఓటర్ల తీర్పు విలక్షణంగా ఉంది. ఓ వైపు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన ముగ్గురు కీలక ఎంపీలు ఘోరంగా ఓటమి పాలయ్యారు.
కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, కోరుట్ల నుంచి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, బోథ్ నుంచి ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు చతికిలపడ్డారు. ఇదే సమయంలో అసెంబ్లీలో బీజేపీ 3 స్థానాల నుంచి అనూహ్యంగా 8కి చేరుకుంది. అయినప్పటికీ ముగ్గురు కీలక ఎంపీలు అసెంబ్లీ బరిలో నిలిచినా గెలుపు దక్కకపోవడం కొసమెరుపు. ఎంపీలుగా ఉండి వాళ్ళ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయకపోవడంతో వాళ్లను ప్రజలు బహిష్కరించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

1. మల్కాజిగిరి ఎంపీ
– రేవంత్ రెడ్డి – కొడంగల్ గెలుపు
2. భువనగిరి ఎంపీ
– కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి – నల్గొండ గెలుపు
3. నల్గొండ ఎంపీ
ఉత్తమ్ కుమార్ రెడ్డి – హుజుర్ నగర్ గెలుపు

ఈ ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగారు. కొడంగల్'లో పట్నం నరేందర్ రెడ్డి, నల్గొండలో కంచర్ల భూపాల్ రెడ్డి, హుజుర్ నగర్ నియోజకవర్గంలో సైదిరెడ్డిలను కాంగ్రెస్ లోక్'సభ ఎంపీలు చిత్తుగా ఓడించేశారు.

### గెలిచిన బీఆర్ఎస్ ఎంపీ ..

దుబ్బాక నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న మెదక్ ఎంపీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావును చిత్తుగా ఓడించారు.

### ఏడుగురు ఎంపీల్లో నలుగురి విజయం ..

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏడుగురు ఎంపీల్లో కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 1 గెలవగా, బీజేపీ నుంచి పోటీ చేసిన ముగ్గురు ఎంపీలు ఓడిపోవడం ఆ పార్టీలో కలకలం రేపుతోంది.

### గత లోక్'సభ అభ్యర్థులు ఈసారి అసెంబ్లీకి ..

గత ఎన్నికల్లో పార్లమెంట్ లోక్ సభకు ప్రాతినిధ్యం వహించిన అభ్యర్థులు ఈసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు.

### ఈసారి అసెంబ్లీలోకి కాంగ్రెస్ మాజీ ఎంపీలు ..

1. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ – పెద్దపల్లి మాజీ ఎంపీ
2. హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ – కరీంనగర్ మాజీ ఎంపీ
3. పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి – ఖమ్మం మాజీ ఎంపీ
4. భువనగిరి మాజీ ఎంపీ – రాజగోపాల్‌రెడ్డి – మునుగోడు ఎమ్మెల్యే

### బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీలు ..

మెదక్ మాజీ ఎంపీ
– కేసీఆర్ – గజ్వేల్ ఎమ్మెల్యే
మల్కాజిగిరి మాజీ ఎంపీ
– చామకూర మల్లారెడ్డి – మేడ్చల్ ఎమ్మెల్యే
వరంగల్ మాజీ ఎంపీ
– కడియం శ్రీహరి – స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే

### ఈటెలకు కూడా తప్పని ఓటమి..

మొత్తంగా ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. మరోవైపు బీజేపీ ఓట్ల శాతం, సీట్ల శాతం గతంలో కంటే ఈసారి భారీగా పెరగడం గమనార్హం. ఇదే సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థులు కొంత మేర లాభపడినా, బీజేపీ టాప్ లీడర్స్ బండి, ఈటెల, ధర్మపురి, రఘునందన్ రావు, బాపురావు, బొడిగె శోభతో పాటు కందుల సంధ్యారాణి, భోగ శ్రావణి లాంటి అభ్యర్థినులు ఘోరంగా ఓటమి పాలయ్యారు. దీంతో బీజేపీ పెట్టుకున్న 25 అసెంబ్లీ స్థానాల్లో విజయం లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. వీళ్లు ప్రజల సమస్యల కంటే అధికార పార్టీని తీర్చడమే ధ్యేయంగా పెట్టుకోవడం తో ప్రజలలో వీళ్ళపై చులకన భావం ఏర్పడిందని మొదటగా నియోజకవర్గంలో ప్రజల సమస్యలపై అవినీతి అక్రమాలపై పట్టు సాధించాలన్న అవగాహన ఈ నాయకులకు లేకపోవడం విడ్డూరమే కదా.

# మొన్నటి ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగలే

- ఎన్నికల్లో ఫలితాలు బిజెపిని నిరాశపరిచాయి
- గజ్వేల్ కార్యకర్తల భేటీలో ఈటెల రాజేందర్



**సిద్దిపేట (ప్రశ్నా న్యూస్) :** తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగివుంటే ఫలితాలు మరోలా ఉండేవని బీజేపీ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. మొన్నటి ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగలేదన్నారు. అలా జరిగే ఉంటే ప్రజలు, ధర్మం, న్యాయం గెలిచేవన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో బీజేపీకి 14 వందల పైగా ఓట్లు వస్తే ఇప్పుడు ప్రతీ గ్రామంలో కమలం పార్టీకి పెద్ద ఎత్తున కార్యకర్తలు తయారయ్యారని ఈటల అన్నారు. అలాంటపపుడు ఓట్లు పెరగాల్సి ఉందిన్నారు. కానీ అలా జరగేలదన్నారు. ఎన్నికల తీరు, ఫలితాలు బిజెపికి నిరాశ కలిగించిన మాట వాస్తవమన్నారు. ఇప్పుడు జరిగిన ఎన్నికలు రాష్ట్ర ఎన్నికలని, రేపు జరగబోయే ఎన్నికలు నరేంద్ర మోడీకి సంబంధించిన ఎన్నికలన్నారు. ఈ ఎన్నికల్లో 8 స్థానాలు గెలుచుకొని రెండు పార్టీలకు బీజేపీ ముచ్చెమటలు పుట్టిస్తోందన్నారు. స్కీములైనా తాను చేస్తున్నామని, తాము ఇస్తున్నామని ఏ నాడూ ప్రధాని మోదీ అనలేదని ఈటల పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తుందని మాత్రమే అంటారని పేర్కొన్నారు. కానీ తెలంగాణలో మాత్రం ఏ స్కీములైనా కేసీఆర్ తానిస్తున్నానని అంటారన్నారు. కేసీఆర్ ఏమైనా ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నాడా.. నీయబ్బ జాగీరా అని మేము ఎన్నోసార్లు ప్రశ్నించాం. మొన్న జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ గెలిస్తేనే ఏ స్కీములైన వస్తాయని, పెన్షన్‌లు, కళ్యాణ లక్ష్మి ఉంటాయని, రియల్ ఎస్టేట్ ఉండాలంటే కేసీఆర్ ఉండాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ప్రజలు కెసిఆర్ హామీలకు, బిఆర్ఎస్ స్కములకు లొంగలేదన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఈటెల రాజేందర్ గజ్వేల్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

## ఫ్రాన్స్ ప్రతినిధులతో ఐటి మంత్రి శ్రీధర్ బాబు భేటీ

### హైదరాబాద్‌లో పెట్టుబడులకు ఆహ్వానం



**హైదరాబాద్ (ప్రశ్నా న్యూస్:** ఫ్రెంచ్ కంపెనీ మెరియో సిఇవో రెమి ప్లెనెట్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం శుక్రవారం పరిశ్రమలు, ఎ÷ు శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో భేటీ అయ్యారు. హైదరాబాద్‌కు చెందిన హెచ్‌సి రోబోటిక్స్ సౌజన్యంతో సాయుధ దళాల కోసం అధునాతన గింబాల్స్ ను తయారు చేసేందుకు రూపొందించిన ప్రణాళికను ప్రతినిధి బృందం మంత్రికి వివరించారు. భారతదేశంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేయబోతున్న ప్రత్యేకమైన ప్రాజెక్టుకు అవసరమైన సహాయాన్ని అందిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. వారం రోజుల పాటు భారతదేశ పర్యటనకు వచ్చిన ఈ బృందం రక్షణ మంత్రిత్వ శాఖ, ఇతర రక్షణ సంస్థల ఉన్నతాధికారులను కలిసి వారి ప్రణాళికలను వివరించారు. ఎయిర్ ఫోర్స్ చీఫ్, వెస్ట్రన్ నేవల్ కమాండ్, ఇండియన్ కోస్ట్ గార్డ్ లను సందర్శించారు. హెచ్‌సి రోబోటిక్స్ బృందంలో సిఇవో వెంకట్ చుండి, డైరెక్టర్ డాక్టర్ రాధాకిషోర్ ఉన్నారు. ఫ్రెంచ్ బృందంలో మిస్టర్ మాథ్యూ డెస్కోర్స్, టెక్నికల్ మేనేజర్ ,నోయెమీ లాన్సియన్, సేల్స్ మేనేజర్ ఉన్నారు.

# అక్రమ షెడ్ల నిర్మాణాలపై చర్యలేవి.?



- భారీ అక్రమ షెడ్ల నిర్మాణం పట్టించుకోని పిర్జాదిగూడ టౌన్ ప్లానింగ్ ఏసిపి
- అక్రమ షేడ్ల నిర్మాణాలకు జై కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 1 వ డివిజన్ సాయి నగర్ కాలనీ లో భారీ అక్రమ షెడ్ నిర్మాణం
- జనావాసాల మధ్య అక్రమ షెడ్లు, గోదాంల నిర్మాణాల జోరు పట్టించుకోని అధికారులు
- అవినీతి అక్రమాలను పట్టించుకోని టౌన్ మున్సిపల్ కమిషనర్.?





**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మున్సిపల్ శాఖ పూర్తిగా అవినీతి మయం అయిపోయింది ఇంకా అధికారులు అవినీతిని అక్రమాలను మరవలేక పోతున్నారు. ధనార్చనగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ కోట్ల నల్ల దాన సంపాదనకు ఎగబడ్డారు. జనావాసాల మధ్య భారీ గోదాంలు లేదా షెడ్లు నిర్మాణం చేసేందుకు మాత్రం ఎటువంటి అనుమతులు జారీ చేయరు.కానీ పీర్జాజిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా ప్రతినిధుల అండదండతో 1 వ డివిజన్ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.పీర్జాదిగూడ 1 వ డివిజన్ పరిధి లోని సాయి నగర్ కాలనీ లో ఓ వ్యక్తి భారీ షెడ్డు నిర్మాణం చేపట్టారు.ఇంత భారీ ఎత్తున అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం విడ్డూరంగా మారింది. ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టిన అనుమతులు తప్పనిసరి కానీ అక్రమార్కులు నిబంధనలు తుంగలో తొక్కి అధికారుల, ప్రజా ప్రతినిధుల అండదండలు ఉండడంతోనే షడ్ నిర్మాణ పనులు కానిచ్చేస్తున్నారు. దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడుతుంది.అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని చాలా సందర్భాల్లో మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు కానీ ఏనాడు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు అందుకోసమే మున్సిపల్ శాఖ భ్రష్టు పట్టిపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ శాఖ అధికారులు భారీగా మామూళ్లకు అలవాటు పడి అక్రమ షెడ్ల నిర్మాణాలను పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికులు ఫిర్యాదులు చేస్తే అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప అక్రమ షెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు చెబుతున్నారు. భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలపై అధికారులను వివరణ కోరగా మున్సిపాలిటీ పరిధిలోని 1 వ డివిజన్ సాయి నగర్ కాలనీ లో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయా ఆ విషయం ఇంకా మా దృష్టికి రాలేదంటూ అధికారులు వ్యవహరించడం వాళ్ళ అవినీతి అక్రమాలకు నిదర్శనంగా మారిందని దీనిని బట్టి చూస్తే పీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది కమిషనర్ ఏ మాత్రము డ్యూటీ చేయడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు, మేయర్, డిప్యూటీ మేయర్ స్పందించి అక్రమ నిర్మాణాలపై అక్రమ షెడ్లపై చర్యలు తీసుకొని కూల్చివేతలు చేయాలని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న సిబ్బంది, అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.



### అవినీతి, అక్రమాలను మేయర్, డిప్యూటీ మేయర్ పట్టించుకోరా.?

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ భవనాలు, అక్రమ షెడ్ల నిర్మాణాలపై మేయర్ డిప్యూటీ మేయర్ పట్టించుకోరా.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వీళ్లకు అవినీతి అక్రమాలపై స్పందించే బాధ్యత లేదా.? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మేయర్ డిప్యూటీ మేయర్ ఎందుకు అధికారులకు ఆదేశించడం లేదు అంటే ప్రత్యక్షంగా పరోక్షంగా అక్రమ నిర్మాణాలను వీలు ప్రోత్సహిస్తున్నారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల అండదండతోనే అవినీతి అక్రమాలు జరుగుతాయని అందుకు నిదర్శనమే పిర్యాదు కూడా మున్సిపాలిటీ మారిందన్న విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. ఇప్పటివరకు మేయర్ డిప్యూటీ మేయర్ ఒక్క అక్రమ నిర్మాణం పై కూడా స్పందించకపోవడం చూస్తుంటే అవినీతి అక్రమాలపై ప్రోత్సాహం ఎంత ఉందో.? అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధుల కనుసైగల్లో అవినీతి అక్రమాలకు మారుపేరుగా మారిందన్న విమర్శలకు తావిస్తోంది.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588